## కాంగ్రెస్‌లో కొనసాగడంపై ఆలోచిస్తా

### మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**ప్రజాపక్షం/జగిత్యాల :** కాంగ్రెస్ పార్టీలో కొనసాగడంపై ఆలోచిస్తానని మాజీ మంత్రి జీవన్ రెడ్డి మరోసారి సంచలన వాఖ్యలు చేశారు. మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇంధిరా భవన్‌లో జీవన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మార్పుపై మాట్లాడారు. జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నిక రోజే కాంగ్రెస్ పార్టీలో కొనసాగడం కొంత ఆలోచించుకునే పరిస్థితి ఏర్పడుతుందని ఆనాడే పేర్కొన్నానన్నారు. అంతే తప్పా ఇప్పుడు ఇంకా ముందుకు వెళ్ల లేదన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న మిత్రులు, కార్యకర్తలు సూచనలు, సలహాలు తీసుకుంటానని సమయం, సందర్భం వచ్చిన రోజు తగిన నిర్ణయం తీసుకుంటానన్నారు.


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం | 11 మార్చి, 2026 | పేజీలు :08


# విద్యార్థులతో వెట్టిచాకిరి

స్థానిక ప్రగతి నగర్
పాఠశాలలో ఘటన
చర్యలు తీసుకోవాలని
తల్లిదండ్రుల డిమాండ్

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** ఎన్నో ఆశయాలతో, ఆశలతో పసి పిల్లలను బడికి పంపించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తల్లిదండ్రులు ఎంతో ఆశపడి పాఠశాలలకు పంపిస్తుంటారు. కానీ ప్రభుత్వ పాఠశాలలలో దీనికి భిన్నంగా చిన్నారులచే వెట్టిచాకిరి చేస్తున్న ఉపాధ్యాయుల వైనం ప్రజాపక్షం కంటికి చిక్కింది. వివరాల్లోకి వెళితే స్థానిక పెద్దపెల్లి పట్టణ కేంద్రంలోని ప్రగతి నగర్ పాఠశాలలో మంగళవారం రోజున పాఠశాలలో చదువుతున్న చిన్నపిల్లలను పాఠశాల బిల్డింగ్ పై ఎక్కించి స్లాబు మొత్తం ఊడిపించారు. స్లాబు పైన కరెంటు వైర్లు ఉండగా పిల్లలు అవి గమనించకుండానే స్లాబును మొత్తం శుభ్రపరిచారు. ఈ విషయం తెలిసిన వెంటనే తల్లిదండ్రులు స్థానిక ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో గొడవకు దిగారు. తమ పిల్లలను చదువు కోసం బడికి పంపిస్తే వెట్టిచాకిరి పనులు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.కరెంటు వైర్లు తగిలి, లేక బిల్డింగ్ పై నుండి కింద పడితే పిల్లలకు ప్రమాదం అని తెలిసి కూడా పిల్లలను స్కూల్ బిల్డింగ్ పైకెక్కించి పని చేయించిన ప్రధానోపాధ్యాయురాలు, స్కూల్ సిబ్బందిపై విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.




## పంచాయతీ భవనాల నిర్మాణం వేగవంతం




### కలెక్టర్ చిత్రా మిశ్రా

**ప్రజాపక్షం/కరీంనగర్:** గ్రామపంచాయతీ భవనాల నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. ఎన్ ఆర్‌ఈజీఎస్ కార్యక్రమం ద్వారా మంజూరైన పలు ప్రభుత్వ భవనాల నిర్మాణ పనుల పురోగతిపై డిఆర్డిఓ, ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్‌ఆర్‌ఈజీఎస్ కార్యక్రమం ద్వారా మంజూరైన గ్రామపంచాయతీ, అంగన్వాడి, పాఠశాల, ఇతర భవనాల నిర్మాణంలో వేగం పెంచాలని అన్నారు. ఇంకా ప్రారంభం కానీ పనులపై ఎంపీడీవోలు, తహసిల్దార్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. స్థలం కొరత ఉన్న గ్రామాల్లో ఎంపీడీవోలు, తహసీల్దార్లు క్షేత్ర స్థాయిలో సందర్శించి అనువైన స్థలాన్ని వెంటనే గుర్తించాలని ఆదేశించారు. మండల స్థాయిలో సర్పంచ్, కార్యదర్శి, ఏఈ, డిఈ, ఎంపీడీవోలు సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. భవన నిర్మాణాల వేగవంతానికి, అక్కడ ఎదురయ్యే సమస్యల పరిష్కరించాలని తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. స్లాబ్, రూఫ్ లెవెల్ కు చేరుకున్న భవన నిర్మాణ పనులు వేగవంతం చేసి ప్రజాపాలన కార్యక్రమంలో ప్రారంభించేలా ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, డిఆర్డి ఓ శ్రీధర్, పంచాయతీరాజ్ ఈఈ రహమాన్, ఎంపీడీవోలు, డిఈలు, ఏఈలు పాల్గొన్నారు.



## పశువులకు గాలికుంటు టీకాలు తప్పనిసరి

### కలెక్టర్ కుమార్ దీపక్

**ప్రజాపక్షం/దండేపల్లి/నస్పూర్:** పాడి రైతులు తమ పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. మంగళవారం దండేపల్లి మండలం రాజంపేట గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాడి రైతుల ఆర్థికాభివృద్ధి, పశువుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఉచితంగా టీకాలు పంపిణీ చేస్తోందని తెలిపారు. గత ఏడాది ఈ కార్యక్రమం 100 శాతం విజయవంతమైందని పేర్కొన్నారు. మేకలు, గొర్రెలు, పౌల్ట్రీ ఫారాలలో వ్యాధుల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని, లైవ్ స్టాక్ పథకంలో ప్రభుత్వం 50 శాతం రాయితీ అందిస్తోందని వివరించారు. రైతులు పశువులకు ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే వైద్యాధికారులను సంప్రదించాలని కోరారు. అనంతరం గ్రామంలోని వృద్ధాశ్రమాన్ని, నర్సరీని సందర్శించి మొక్కల సంరక్షణపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పారిశుధ్య పనులను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ద్వారక గ్రామంలో ఎస్టీ వసతి గృహ నిర్మాణ పనులను, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం, విద్య అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. గోదావరి తీరంలో పుష్కర ఘాట్ ఏర్పాటుపై స్థల పరిశీలన చేశారు. రెబ్బెనపల్లిలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల స్థలాన్ని, పల్లె దవాఖానను సందర్శించి రోగులకు మెరుగైన సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు.

గూడెం సత్యనారాయణ స్వామి ఆలయాన్ని సందర్శించి పర్యాటక అభివృద్ధికి నివేదికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశువైద్య అధికారి యాకుబ్ రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్, తహసిల్దార్ రోహిత్ దేశ్ పాండే, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# మార్కెట్ స్థలాలు మనమే కాపాడుకుందాం!



**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం కుందనపల్లిలోని మార్కెట్ యార్డు వద్ద పెద్దపల్లి జిల్లా గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం రౌండ్ టేబుల్ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో కుందనపల్లిలోని మార్కెట్ యార్డు అక్రమణపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లాలోని ఎలిగేడు, ముత్తారం, కాల్వశ్రీరాంపూర్, ధర్మారం, సుల్తానాబాద్, కుందనపల్లి మార్కెట్ స్థలాల పరిరక్షణకు సరిహద్దు రాళ్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఇందు కోసం ఒక ప్రత్యేక మార్కెట్ రక్షణ కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. స్థలాల అభివృద్ధికి, తాగునీటి, విద్యుత్తు సౌకర్యాలు, ఇనుప కంచె, ర్యాంపుల ఏర్పాటుకు అవసరమైన నిధులు కేటాయించాలని కోరుతూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతియాదవ్, కన్వీనర్ మేకల నర్సయ్యయాదవ్, జిల్లా అధ్యక్షులు సలేంద్ర రాములుయాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలారపు పర్వతాలుయాదవ్, నూనెటి సంపత్‌యాదవ్, మేకల నర్సయ్యయాదవ్, నర్ల అంజయ్యయాదవ్, దాడి చంద్రమౌళియాదవ్, లాల్‌రాజుయాదవ్, పర్శ సమ్మయ్యయాదవ్, తమ్మనవేని కొమురయ్యయాదవ్, అర్కుటి కొమురయ్యయాదవ్, ఎల్క కొమురయ్యయాదవ్, గుంట బాపుయాదవ్, గోపు కొమురయ్యయాదవ్, దొంగల మహేందర్‌యాదవ్, గంధం నాగరాజుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుంట్ల కవిత అరెస్టు అప్రజాస్వామికం

**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:** ఖమ్మం జిల్లాలో వెలుగుమట్ల బాధితుల పక్షాన అంబేద్కర్ భవన్‌లో నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభించిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని జాగృతి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ ఖండించారు. మహిళా పోలీసులు లేకుండా ఒక మహిళా నాయకురాలును ఖమ్మంలో అరెస్టు చేసి హైదరాబాద్ వరకు తరలించడం సరికాదన్నారు. ముగ్గురు మంత్రులు ఉన్న ఖమ్మం జిల్లాలో దోపిడీ ప్రధాన ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు. నిర్వాసితులకు మద్దతుగా దీక్ష చేస్తున్న జాగృతి అధ్యక్షురాలు కవితను అడ్డుకోవడం అంటే ప్రజల గొంతును అణచివేయడమేనన్నారు. అరెస్టులు, కేసులకు కవిత బెదిరిపోరన్నారు. రేవంత్‌రెడ్డి ప్రజాపాలన పేరుతో బుల్డోజర్లను నమ్ముకుని పరిపాలన చేస్తుందన్నారు. పేదల భూములు లాక్కుని ప్రభుత్వ పెద్దలే తమ బినామీల పేరుతో కబ్జాలు చేస్తున్నారని, బాధితుల పక్షాన కవిత దీక్షకు పాల్పడితే ఖమ్మంలో అరెస్టు చేసి హైదరాబాదుకు తీసుకువచ్చినా తన దీక్షను కొనసాగిస్తూనే ఉందన్నారు. యావత్తు తెలంగాణ ప్రజలు కవిత దీక్షకు మద్దతుగా వస్తున్నారన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా వెలుగుమట్లలో కూల్చిన స్థలంలో బాధితులకు పక్కా ఇళ్ల నిర్మాణం చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజల తిరుగుబాటు తప్పదన్నారు.

## ఎల్లంపల్లిలో కాలువల పూడికతీత

**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం ఎల్లంపల్లి గ్రామ సర్పంచి ఆరుముళ్ల మాధవి మల్లేష్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రజా పాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలో మురుగు కాలువల పూడికతీత, రహదారుల శుభ్రత, నూతన బోరు బావి తవ్వకం పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి గుమ్మల శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్స్ సాగు భవిష్యత్తులో ఎంతో లాభదాయకం

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం లోని రైతు వేదికలో ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ తోటల సాగు ,సబ్సిడీల గురించి, క్షేత్రస్థాయిలో గెలల సేకరణ, నాణ్యమైన గెలలు హార్వెస్టింగ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి డిహెచ్‌ఎస్ఓ జగన్ మోహన్ రెడ్డి,హెచ్ ఓ జ్యోతి, సీఈఓ. కే. కళ్యాణ్,ముత్తారం సర్పంచ్ రవీందర్ రావు, ఫీల్డ్ ఆఫీసర్స్ అజయ్,రంజిత్, హెచ్ ఇ ఓ రాజశేఖర్, రైతులు పాల్గొనడం జరిగింది.ఆయిల్ ఫామ్స్ సాగు భవిష్యత్తులో ఎంతో లాభదాయకం అని ముత్తారం సర్పంచ్ రవీందర్ రావు, రైతులకు వివరించారు.

## ప్రజాపాలన, ప్రభుత్వ పథకాలపై ప్రజాప్రతినిధులకు అవగాహన



**ప్రజాపక్షం/కరీంనగర్:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈ నెల 12న సర్పంచులు, మున్సిపల్ వార్డు సభ్యులు, చైర్మన్, వైస్ చైర్మన్ లకు నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమం పై జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు అమలు చేయడంలో ప్రజా ప్రతినిధుల పాత్ర కీలకమని అన్నారు. నూతనంగా ఎన్నికైన వారు సహా, ప్రతి ఒక్కరికీ ఈ కార్యక్రమాలపై అవగాహన ఉండాలని తెలిపారు. అందువల్ల ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రజలకు లబ్ధి చేకూర్చే వివిధ పథకాలు, కార్యక్రమాలు, వాటి అమలు, లబ్ధి పొందే విధానంపై వివరించాలని అన్నారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రజా ప్రతినిధుల పాత్ర,పై అవగాహన కల్పించాలని అన్నారు. 99 రోజుల ప్రజా పాలన కార్యాచరణ గురించి స్పష్టంగా తెలిపాలని, ఈ కార్యక్రమంలోని 10 అంశాలు వాటి ప్రాధాన్యతను వివరించాలని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, ఎస్సీ వెల్ఫేర్ డిడి నాగలేశ్వర్, డివైఎస్ఓ శ్రీనివాస్, హౌసింగ్ శాఖ పిడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## భారీగా తరలివెళ్లిన తెలంగాణ ఉద్యమకారులు



**ప్రజాపక్షం/గోదావరిఖని :** హైదరాబాద్‌లో గన్‌పార్క్ వద్ద మంగళవారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ ఉద్యమం మిలియన్ మార్చ్ కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ నుంచి భారీ సంఖ్యలో తెలంగాణ ఉద్యమకారులు బస్సులో బయలుదేరి వెళ్లారు. రాష్ట్ర కన్వీనర్, జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లాలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు మాద నారాయణరెడ్డి, దొబ్బల చంద్రకళ, నూనె రాజేశం, బింగి రాజు, మంతిని విజయ్‌కుమార్, గోగుల రాజిరెడ్డి, చర్లపల్లి సురేష్‌గౌడ్, ఆల శ్రీనివాస్‌రెడ్డి, లలితా ఠాకూర్, కందుల అశోక్‌పటేల్, జనగామ రవి, గుజ్జుల పద్మ, జ్యోతి ఠాకూర్, మద్దెల సంజీవ్, కట్ల ప్రతాప్, గోవింతుల ఎల్లస్వామి, గుర్రాల వీరేశం, పంగ రవిలు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి




**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:** కరీంనగర్‌లోని ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (అటానమస్) అధ్యాపకులు 2026– 27 విద్యాసంవత్సరానికి సంబంధించిన అడ్మిషన్ల ప్రచారంలో భాగంగా ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను సందర్శించి విద్యార్థులకు కళాశాల వివరాలను తెలియజేశారు. ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు కరపత్రాలను అందజేసి ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశం తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కరీంనగర్ పట్టణంలోని సుమారు 20 ఇంటర్ పరీక్ష కేంద్రాలను అధ్యాపకులు సందర్శించి విద్యార్థులతో మాట్లాడి కళాశాల ప్రత్యేకతలను వివరించారు. కళాశాలలో ఉన్న నాణ్యమైన విద్యాబోధన, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, ఆధునిక ప్రయోగశాలలు, గ్రంథాలయం, ఇతర విద్యా సౌకర్యాలను విద్యార్థులకు వివరించారు. అదే విధంగా దోస్త్ ద్వారా డిగ్రీ కోర్సులకు ఆన్‌లైన్ అడ్మిషన్ ప్రక్రియ ఎలా ఉంటుందో విద్యార్థులకు వివరించారు. అడ్మిషన్ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులను కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.రామకృష్ణ, వైస్ ప్రిన్సిపల్స్ పి.నితిన్, టి.రాజయ్య, టిజిసిజిటిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.కె.సురేందర్ రెడ్డి, ఐక్యూఏసి కో ఆర్డినేటర్ డా.హర్జ్యోత్ కౌర్, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డా.ఎం.శ్రీనివాస్‌రెడ్డి, దోస్త్ కో ఆర్డినేటర్ డా.ఆర్.రామకృష్ణ అభినందించారు.

## మరణించిన కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి పట్టణంలోని ఇందిరానగర్‌కు చెందిన గుండేటి విజయ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. డిసిసి అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే డా.మేడిపల్లి సత్యం సూచనమేరకు మంగళవారం చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. భవిష్యత్తులోని వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఐదో వార్డు కౌన్సిలర్ వడ్లూరి అనూష శ్యాంసుందర్, స్థానిక యువకులు, వార్డు ప్రజలకు పాల్గొన్నారు.

## చేయూత వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

**ప్రజాపక్షం/చొప్పదండి:** పట్టణానికి చెందని గుండేటి విజయ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా మంగళవారం చొప్పదండి చేయూత వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.5500 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకుడు అకాల మరణం చెందడం చాలా బాధాకరమని, ఇలాంటి కష్టకాలంలో బాధిత కుటుంబానికి అండగా నిలవడం సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. కార్యక్రమంలో చేయూత వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

**ప్రజాపక్షం/గంగాధర:** గంగాధర మండలంలోని ర్యాలపల్లి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ దానె అనసూర్య ఓదెలు మాట్లాడుతూ పాడి రైతులు తప్పనిసరిగా పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలన్నారు. పశువులకు జబ్బు వచ్చిన వెంటనే గ్రహించి సకాలంలో టీకాలు వేయించి వ్యాధుల నుంచి రక్షించుకోవాలని రైతులకు సూచించారు. ప్రతి ఏటా ఒకసారి తప్పకుండా టీకా వేయిస్తే జబ్బు రాకుండా ఉంటుందని, పశుసంపద పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బొజ్జె మానస మహిపాల్, పశువైద్యులు లక్ష్మణ్, వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని ఐకెపి సెంటర్‌కు కేటాయించాలి

**ప్రజాపక్షం/గంగాధర:** గంగాధర మండలంలోని చెర్లపల్లి(ఆర్) గ్రామంలో రైతుల సౌకర్యార్థం ఐకెపి సెంటర్ ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం గ్రామ సర్పంచ్ ఎట్టెపు కనుకయ్య ఆధ్వర్యంలో రైతులు తహసీల్దార్ అంబటి రజితకు వినతి పత్రం అందజేశారు. గ్రామానికి సంబంధించిన నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమిని ధాన్యం కొనుగోలు సెంటర్ కోసం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ధాన్యం ఆరబోసుకునేందుకు తాము స్థలాన్ని అద్దెకు తీసుకోవాల్సి వస్తుందని, అద్దె స్థలంలోనే కొనుగోలు సెంటర్ నడుస్తుందన్నారు. ప్రతిసారి ఉన్న కొద్దిపాటి అద్దె స్థలంలో తాము ధాన్యం ఆరబెట్టేందుకు నానా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, తమ సమస్యను తహసీల్దార్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో అయిలయ్య, వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఫుడ్ ఫెస్టివల్

**ప్రజాపక్షం/ముత్తారం :** గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ముత్తారం మండల కేంద్రంలో ఐసిడిఎస్ వారి ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్స్ ఏర్పాటు చేసినటువంటి ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమన్ని సిడిపిఓ పుష్పలత, ఎంపీడీవో సురేష్, సూపర్వైజర్ స్వప్న ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిడిపిఓ పుష్పలత మాట్లాడుతూ తమ తమ వార్డులో ఉన్నటువంటి గర్భిణీ స్త్రీలను సంబంధిత అంగన్వాడి సెంటర్‌లో మధ్యాహ్నం భోజనం చేసేలా తమరు బాధ్యత తీసుకోవాలని తద్వారా తల్లి గర్భంలో ఉన్నటువంటి శిశువు గ్రోతింగ్ మెరుగుపడుతుందని అదేవిధంగా 3 నుండి5 సంవత్సర మధ్య పిల్లలను అంగన్వాడి పాఠశాలలో చేర్పించాలని నూతనంగా ఎన్నికైనటువంటి వార్డు సభ్యులకు వారు వివరించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లు వార్డు సభ్యులు టీచర్లు శోభ,కళావతి,సత్యవతి, రమ,శారద,తిరుమల, పాల్గొన్నారు.

# జనగామలో ఉచిత మెడికల్ క్యాంప్

ప్రజాపక్షం/పెద్దపల్లి : రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆరవ డివిజన్ జనగామ లో ఉన్న అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నందు ఉచిత మెడికల్ క్యాంపు ను ఆరవ డివిజన్ జనగామ కార్పొరేటర్ ఆవుల తోకల శ్యామనిరమేష్ ప్రారంభించారు. మంగళ వారం జరిగిన ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతిప్రణాళికలో భాగంగా ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం జరుగుతుం దని,ఈ శిబిరంలో ప్రజలకు సంబంధించిన అనేక అనారోగ్య సమస్య లను పరిశీలించడం కోసం ప్రభుత్వం ప్రత్యేక డాక్టర్ లను పంపించడం శుభ పరిణామం అని, దీని వల్ల ప్రజారోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని ఆమె పేర్కొన్నారు.ఈ క్యాంప్‌లో వివిధ విభాగాలకు చెందిన వైద్య నిపుణులైన గైనకాలజిస్ట్ మహిళల ఆరోగ్య సమస్యల కోసం, పిల్లల వైద్య సేవల కోసం పీడియాట్రిక్, కంటి ఆరోగ్యానికి సంబంధించి ఆప్తమాలజిస్ట్, ఎముకలు మరియు కీళ్ల సమస్యల కోసం ఆర్థోపెడిక్ డాక్టర్, దంత సమస్యల కోసం డెంటిస్ట్ డాక్టర్, సాధారణ ఆరోగ్య సమస్యల కోసం ప్రత్యేక డాక్టర్ లు వచ్చి పేషెంట్లను పరిశీలించి అవస రమైన మెడిసిన్ లను హాస్పిటల్ పారామెడికల్ సిబ్బంది అందజేశారని ఆమె పేర్కొన్నారు. మధ్యతరగతి ప్రజ లకు ఒకే చోట ఇన్ని రకాల స్పెషలిస్ట్ వైద్యులను ఉచిత మెడికల్ క్యాంపు కు పంపడం ద్వారా ప్రజలకు మెరు గైన ఉచిత చికిత్స లభిస్తుందని ఆమె అన్నారు. ప్రభుత్వం నేరుగా ప్రజల వద్దకు వైద్య సేవలను తీసు కువెళ్లడం అభినందనీయమని ఆమె అన్నారు. ఈ మెడి కల్ క్యాంపు లో నిపుణులైన వైద్యులతో పాటు వైద్య సిబ్బంది పాల్గొని సేవలు అందించారు.

## సావిత్రిబాయి పూలే అడుగుజాడల్లో నడవాలి

ప్రజాపక్షం/ఉట్నూర్: భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని లంబాడీల ఐక్య వేదిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు, న్యూ నలంద పాఠశాల కరస్పాండెంట్ జాదవ్ వసంత్ రావు అన్నారు. మంగళవారం సావిత్రిబాయి పూలే వర్ధంతిని పురస్కరించుకొని మండలంలోని లింగోజితండా ఎక్స్ రోడ్డు వద్ద గల పాఠశాలలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సమాజ అభివృద్ధిలో విద్య ప్రాముఖ్యతను గుర్తించి విద్యార్థులు ఉన్నత శిఖరా లను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు యూత్ ఫెస్టివల్ ప్రోగ్రామ్

ప్రజాపక్షం/ఉట్నూర్: ఈ నెల 11న ఉట్నూర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లా స్థాయి కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎ స్ఎస్ యూత్ ఫెస్టివల్ నిర్వహించడం జరుగు తుందని కళాశాల ప్రిన్సిపాల్ టి.ప్రతాప్‌సింగ్ అన్నారు. ఆయన మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎన్ఎస్ఎస్ యూత్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని ఉట్నూర్ కేంద్రంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి కాకతీయ యూనివర్సిటీ వైస్ చాన్సిలర్ ప్రొఫెసర్ కె ప్రతాప్ రెడ్డితో పాటుగా స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఐటీడీఏ పీఓ యువరాజ్ మర్మట్, ఎన్ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ నారాయణలు హాజరు అవుతున్నారని తెలిపారు. ఉమ్మడి జిల్లాకు సంబం ధించిన ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలకు సంబంధిం చిన విద్యార్థులు ఆయా అంశాలలో ప్రతిభను కన బర్చేందుకు పాల్గొంటున్నారని, యూత్ ఫెస్టివ ల్‌లో 12 రకాల పోటీలు నిర్వహించడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సాయి ప్రసాద్, ఎన్ఎస్ఎస్ యూనిట్ కోఆర్డినేటర్ రాజశేకర్, డాక్టర్ రవీం దర్, అధ్యాపకులు ఉన్నారు.

## జాతర ఏర్పాట్ల పనుల పరిశీలన

ప్రజాపక్షం/అంతర్గాం : పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలో ఈనెల 18న జరగనున్న శ్రీనూకాంబిక అమ్మవారి జాతర ఏర్పాట్ల పను లను పంచాయతీరాజ్‌శాఖ డి.ఈ. అప్పలనా యుడు పరిశీలించారు. జాతర ప్రాంగణంలో హైమాస్ లైట్ ఏర్పాటు పనులను వెంటనే చేపట్టా లని సంబంధిత కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఏర్పాట్ల పనుల గురించి జాతర కమిటీ ఛైర్మన్ జె.రామారావు, ప్రధాన కార్యదర్శి ఎం.ఎస్.రాజేష్ కుమార్‌లను అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఏలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని సదుపా యాలు కల్పించాలన్నారు.

## విజయవంతంగా లాప్రోస్కోపిక్ సర్జరీలు



ప్రజాపక్షం/పెద్దపల్లి : ప్రైవేట్ హాస్పిటల్లో దీటుగా పెద్ద పల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో లాప్రోస్కోపీ సర్జరీలు విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ కే శ్రీధర్ తెలిపారు. మంగళవారం రోజున బొంపల్లి కి చెందిన 30 సంవత్సరాల మహిళ తీవ్రమైన కుడివైపు కడుపునొప్పితో బాధపడుతూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేసుకోగా గాల్ బ్లాడర్ నెక్ లో స్టోన్ ఉందని వైద్యులు నిర్ధారించి, మంచిర్యాల కి చెందిన 40 సంవత్సరాల ఒక వ్యక్తి కుడివైపు కడుపునొ ప్పితో బాధపడుతూ నెల క్రితం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుప త్రిలో పరీక్షలు చేసుకోగా గాల్ బ్లాడర్ నెక్ లో స్టోన్ మరియు ఇన్ఫెక్షన్ ఉందని వైద్యులు నిర్ధారించి, ఇన్ఫె క్షన్ తగ్గడం కోసం 3 వారాలు మందులు ఇవ్వడం జరి గింది. ఇన్ఫెక్షన్ తగ్గిన తరువాత ఇద్దరు పేషెంట్ లకు అధునాతన పద్ధతిలో లాప్రోస్కోపిక్ కోలిసిస్టెక్టమీ ఆపరే షన్ ను విజయవంతంగా నిర్వహించడం జరిగింది.సర్జ రీల లో పాల్గొన్న వైద్యుల బృందం లాప్రోస్కోప్ సర్జన్ డాక్టర్ అమర సింహా రెడ్డి, జనరల్ సర్జన్ డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ స్వాతి, డాక్టర్ రామమం, డాక్టర్ భవాని. ఈ మూడు సర్జరీలు చేసిన వైద్య బృందాలను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినం దించారు. ఈ సందర్భం గా ప్రజలందికి సూపరింటె డెంట్ చేయు విజ్ఞప్తి ఏమనగా వారికి సంబంధించిన పేషెంట్ హాస్పిటల్ లో ఉన్న సమయం లో సానిటేషన్ గురించి గాని, ఆర్ఎమ్ఒని, నేరుగా సూపరింటెండెంట్ ను సంప్రదించాలని, వారి సమస్యని వెంటనే పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేస్తాం అని సూపరింటెండెంట్ తెలియజేశారు.

## ప్రచార ఆర్భాటాలతో కాంగ్రెస్ పబ్బం గడుపుతోంది



జగిత్యాల జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత

ప్రజాపక్షం/జగిత్యాల :ప్రచార ఆర్భాటాలతో కాంగ్రెస్ ప్రభుత్వం పబ్బం గడుపుతోందని జగిత్యాల జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత ఆరోపించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ భవన్‌లో మంగళవారం దావ వసంత సురేష్ విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రగతి ప్రణాళిక పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం 99శాతం డిస్కౌంట్ ఆఫర్‌లాగా రూపకల్పన చేశారని ఆరోపిం చారు. కాంగ్రెస్ ముసుగులో టీడీపీ పాలన రాష్ట్రంలో సాగుతుందన్నారు. రెండున్నర ఏళ్ల గడుస్తున్నా నేటికి ఆరు గ్యారంటీలు అమలుకు నోచుకోలేదన్నారు. జగి త్యాల జిల్లాలో గతంలో జరిగిన ప్రజాపాలనలో రెండు లక్షల మంది ధరఖాస్తులు చేసుకున్నారని వాటికి పరి ష్కారం నేటికి పూర్తి స్థాయిలో లభించలేదన్నారు. జగి త్యాలలో విచిత్ర పరిస్థితి నెలకొందని ఎవరు ఏ పార్టీలో ఉన్నారో అర్థం కావడం లేదన్నారు. బీఆర్ఎస్‌లోనే ఉన్నానని ఎమ్మెల్యే పేర్కొంటుండగా ఆయన ప్రక్కన మాత్రం కాంగ్రెస్ కండువాలు వేసుకున్న వారే ఉంటు న్నారన్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు ఐల్నేని వెంకటేశ్వర్ రావు, కౌన్సిలర్లు దేవేందర్ నాయక్, హరీష్, నాయకులు ఆనంద రావు, గంగాధర్, ప్రవీణ్, కమలాకర్ రావు, ప్రవీణ్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## దళితులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి



ప్రజాపక్షం/పెద్దపల్లి : దళితు లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి పెద్దపల్లి జిల్లా బృందం జిల్లా కలెక్టరుకు వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు శనిగ రపు మల్లేశం, రాష్ట్ర ఉపాధ్య క్షులు కన్నూరి బాబు మాట్లా డుతూ ప్రభుత్వం నెరవేర్చాల్సిన పలు డిమాండ్లను స్పష్టం చేశారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అభయ హస్తం పథకం ద్వారా ప్రతి దళిత కుటుంబానికి 12 లక్షల ఆర్థిక సహాయం అందించాలని వారు డిమాండ్ చేశారు. ప్రతి అర్హులైన కుటుంబానికి మూడు ఎకరాల సాగు భూమి ఇవ్వాలని, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం అసైన్డ్ భూములకు పట్టాలు ఇచ్చి పూర్తి హక్కులు కల్పించాలని కోరారు. విద్యా హక్కు చట్టం ప్రకారం కార్పొరేట్ విద్యా సంస్థల్లో 25 శాతం ఉచిత విద్యను అమలు చేయాలని, ఎస్సీ కార్పొరేషన్ శాఖకు 15 వేల కోట్ల నిధులు కేటా యించి సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వంలో వైకుంఠధామాలు, కబరస్తా నాల పేరుతో దళితుల నుంచి సేకరించిన అసైన్డ్ భూము లను తిరిగి వారికి అప్పగించాలని వారు కోరారు. పారి శుద్ధ్య కార్మికులను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించి 20 వేల వేతనం అందించాలని, తోళ్ల పరిశ్ర మల శాఖకు 10 వేల కోట్ల నిధులు కేటాయించి మాదిగ యువతకు ఉపాధి కల్పించాలని వారు విన్నవించారు. ఈ కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి పెద్దపల్లి జిల్లా ప్రతినిధులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి మహిళ మృతి

ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు గ్రామపంచాయతీ పరిధిలోని వెంకటేశ్వర పల్లి గ్రామానికి చెందిన బుఖ్య లక్ష్మి (48) సంవత్సరాలు గల మహిళ పురుగుల మందు తాగి మృతి చెందినట్లు మృతురాలి భర్త రాజయ్య తెలి పారు. భర్త తెలిపిన వివరాల ప్రకారం తన భార్య లక్ష్మి కొద్దిరోజు లుగా కడుపునొప్పి తోపాటు తదితర అనారోగ్య సమస్యతో తనతో చెబుతూ ఎప్పుడు బాధపడుతూ ఉండేదని ఇదే క్రమంలో సోమ వారం సాయంత్రం ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు సేవించింది. పురుగుల మందు సేవించిన లక్ష్మి ఇంటి పక్కన ఉన్న వారు గమనించి అస్వస్థతకు గురైన బాధితురాలను చికిత్స నిమిత్తం స్థానిక ముత్తారం ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించిన అనంతరం అక్కడి నుండి 108 వాహ నంలో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న లక్ష్మి పరిస్థితి విషమించడంతో వరంగల్ ఎంజీఎం కి వైద్యులు చూసిన మేరకు తరలించారు. కాగా చికిత్స పొందుతున్న ఆమె మంగళవారం ఉదయం చికిత్స పొందుతూ మృతి చెందినట్లు మృతురాలి భర్త రాజయ్య తెలిపారు. మృతురాలికి ఇద్దరు కూతుర్లు ఉన్నారు.కాగా మృతురాలి భర్త రాజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలి

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట: తల్లిదండ్రుల శ్రమను గుర్తించి మంచిఫ లితాలను సాధించాలని, కష్టం కాకుండా ఇష్టంతో చదవాలని ఎల్లా రెడ్డిపేట మండల విద్యాధికారి గురుగుల కృష్ణహరి అన్నారు. మంగ ళవారం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పదవతరతగతి విద్యా ర్థిని,విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు.స్వయంగా పదోతరగతి హాల్‌టికెట్లను ఇచ్చి ఆల్‌దిబెస్ట్ చెప్పారు.ఆన్సర్‌షీట్ పూర్తిగా నింపా లని,పూర్తయితే ఎండ్ అని మెన్షన్ చేయాలని సూచించారు.ఓయ మ్మార్ షీట్ కు బార్‌కోడ్ ఆధారంగా ఉంటుందని అన్నారు.ప్రశ్నప త్రంపై హాల్‌టికెట్ నెంబర్ రాయాలని తెలిపారు.అరగంట ముందు పరీక్ష కేంద్రం వద్దకు చేరుకోవాలన్నారు.ఐదు నిమిషాలు ఆల స్యంగా వస్తే అనుమతి లేదన్నారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు మనోహరచారి,అధ్యాపక బృందం శంకర్,శ్రీనివాస్,మధు సుధన్,స్వామి,ఇబ్రహిం,తదితరులున్నారు.

## జయ్యారంలో రోడ్డు పనులు ప్రారంభం

ప్రజాపక్షం/పాలకుర్తి: పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం జయ్యారం గ్రామంలో సిమెంటు రోడ్డు నిర్మాణ పనులను రామ గుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ సతిమణి మనాలి ఠాకూర్ మంగళ వారం ప్రారంభించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించి త్వరగా పూర్తి చేయాలన్నారు. గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గాలిపెల్లి తిరు పతి, మాజీ ఎంపీపీ గంగాధరి రమేష్‌గౌడ్ పాల్గొన్నారు.

## శ్రీహనుమన్ మహాయాగం నేడు

ప్రజాపక్షం/రామగుండం : రామగుండం పట్టణ రైల్వే స్టేషన్ సమీ పంలోని శ్రీషిరిడి సాయిబాబా మందిరంలో బుధ, గురువారాల్లో శ్రీఅంజనేయస్వామి మహాయాగం, సాయిబాబా మందిర 30వ వార్షిక యజ్ఞ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు మందిర కమిటి ఛైర్మన్, మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్‌కుమార్ తెలిపారు. మంగళవారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ సతిమణి మనాలి ఠాకూర్ మందిరాన్ని సందర్శించి సాయిబాబాను దర్శనం చేసుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. ఈ మహాయాగంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మందిర సెక్రటరి కలవేని మల్లేశం, సాంస్కృతిక కార్య దర్శి కారబోయిన సాంబయ్య, కోశాధికారి మడక లింగమూర్తి, కార్యనిర్వాహణ కార్యదర్శి సిమ్మని ప్రసాదలు కోరారు.

## విద్యార్థులకు వీడ్కోలు సమావేశం

ప్రజాపక్షం/నిజాంసాగర్: నిజాంసాగర్ మండలంలోని మల్లూర్ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు మంగళవారం వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారితో తమకు ఉన్న అను బంధం గురించి మాట్లాడుకోవడమే కాకుండా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నిజాంసాగర్ ఎంఈఓ వై.తిరుపతిరెడ్డి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ 10వ తర గతి విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమైన దశ అన్నారు.

# కోర్టు నిబంధనలు ఉల్లంఘించి నిందితుడు బోరిగంలో వీరంగం..

**ప్రజాపక్షం/నిర్మల్ లక్ష్మణ్ చందా:**నిర్మల్ జిల్లా లక్ష్మణ్‌చాంద మండలం బోరిగాం గ్రామంలో గిరిజనులపై జరిగిన దాడి ఘటనలో నిందితులు కోర్టు నిబంధనలను బేఖాతరు చేస్తూ మళ్ళీ రెచ్చిపోవడం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది.గతంలో గిరిజనులపై భౌతిక దాడికి పాల్పడి,పోలీస్ స్టేషన్‌పైనే దాడి చేసిన నిందితులకు ఇటీవల కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది.అయితే,అ నిబంధనలను తుంగలో తొక్కి నిందితులు మళ్ళీ బాధితులపై దాడికి ప్రయత్నించడం గమనార్హం.. కోర్టు నిబంధనల ప్రకారం బాధితులను భయపెట్టకూడదని ఉన్నప్పటికీ,నిందితులు మళ్ళీ దౌర్జన్యానికి దిగడంతో బాధితులు,గ్రామస్తులు తీవ్ర భయాందోళనకు లోనవుతున్నారు. నిందితుల ఉల్లంఘనలపై ఇప్పటికే పోలీసులకు సమాచారం అందించినట్లు తెలుస్తోంది. అయినప్పటికీ,నిందితులు బహిరంగంగా తిరుగుతూ మళ్ళీ దాడులకు యత్నిస్తుండటంపై గిరిజన సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

**చట్టం అంటే భయం లేదా..?** నిందితుల వెనుక ఉన్న రాజకీయ శక్తుల అండ చూసుకునే వారు చట్టాన్ని,కోర్టు నిబంధనలను లెక్కచేయడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.''డబ్బు,కులం, రాజకీయ అండ ఉంటే చట్టాన్ని చుట్టంలా మార్చుకోవచ్చా.?'' అని బాధితులు ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికే పోలీస్ స్టేషన్ పై దాడి చేసినా నిందితులకు వస్తుండగా,ఇప్పుడు ఏకంగా కోర్టు ఆదేశాలనే ఉల్లంఘిస్తుండటం శాంతిభద్రతల దుస్థితికి అద్దం పడుతోంది. ప్రభుత్వం,ఉన్నత స్థాయి పోలీసు అధికారులు వెంటనే జోక్యం చేసుకొని, నిబంధనలు ఉల్లంఘించిన నిందితుల బెయిల్‌ను ద్దు చేసి,వారిని శిక్షించాలని గిరిజన సంఘాలు కోరుతున్నాయి.

## గోదావరి నది పుష్కరాలపై అధికారులతో సమీక్ష

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్** :రానున్న గోదావరి నది పుష్కరాలకు సంబంధించి జిల్లాలో ఏర్పాట్లపై బైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్ సంబంధిత అధికారులతో మంగళవారం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ,గోదావరి పుష్కరాలకు పటిష్ట ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు.పుణ్య స్నానాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఇప్పటినుంచి పటిష్ట ప్రణాళికలతో చర్యలు తీసుకోవాలని వారి ఆధ్వర్యంలో చేపట్టబోయే పనులు గురించి దిశా నిర్దేశం చేశారు.ఈ సమావేశంలో డిపిఒ శ్రీనివాస్,డిఎంహెచ్వో రాజేందర్,వివిధ శాఖల ఇంజనీరింగ్ విభాగాల అధికారులు,ఇతర అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు టివి వితరణ

**ప్రజాపక్షం/నిజామాబాద్:**ధర్పల్లి మండల కేంద్రంలోని నడిమి తండా గ్రామపంచాయతీ పరిధిలోని రూప్‌సింగ్ తండా (లక్ష్మీ చెరు తండా) ఎంపీపీ ప్రాథమిక పాఠశాలకు నడిమి తండాకు చెందిన అంగన్‌వాడీ టీచర్ కవిత రాంచందర్ నాయక్ దంపతులు టివిని అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు గంగాధర్ మాట్లాడుతూ పాఠశాలలో టివి అవసరముందని తెలుసుకుని స్పందించి ప్రాథమిక పాఠశాలకు అందించినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.ప్రభుత్వపాఠశాల బలోపేతం కోసం ప్రతిఒక్కరూ స్పందించాలని కవితా రాంచందర్ దంపతులను ఆదర్శంగా తీసుకుని వారు చదువుకున్న పాఠశాలకు సేవ చేయాలని కోరారు. టివి అందజేసిన దంపతులకు విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ కవిత, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ప్రారంభించిన : ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/బైంసా:** రైతుల సంక్షేమం, పశుసంపద రక్షణలో భాగంగా పశు వైద్య పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్,హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు,పశుపోషకుల అభివృద్ధే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు.పశుసంపదను కాపాడేందుకు గాలికుంటు వంటి వ్యాధుల నివారణకు టీకాలు ఎంతో కీలకమని పేర్కొన్నారు.

# బైంసాలో సావిత్రిబాయిఫూలే వర్ధంతి..




**ప్రజాపక్షం/బైంసా:**బైంసా పట్టణంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో మహిళా విద్యకు మార్గదర్శకురాలు మహనీయురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.చింతలభోరి గ్రామ సర్పంచ్ తెలంగాణ ఉద్యమకారుడు శ్రీ బోస్లే పండిత్ రావు పటేల్ తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం కార్యదర్శిగా ఎన్నుకోబడిన సందర్భంగా వారికి ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా భోంస్లే పండితరావు పటేల్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఉద్యమకారులకు ఎన్నికల మేనిఫెస్టోలో ఇటీవల నిజామాబాద్ లో పొన్నం ప్రభాకర్ గౌడ్ మహేష్ కుమార్ గౌడ్ వాగ్దాన అమలులో ఇచ్చిన ఒక నెల గడువు ముగియడానికి వస్తుందని కావున వెంటనే హామీలను అమలు చేయాలని లేనియెడల యావత్ తెలంగాణ మరో ఉద్యమమునకు నాంది పలకాల్సి వస్తుందని తెలిపారు.చాకేటి లస్మన్న మాట్లాడుతూ మిలియన్ మార్చ్ నకు జ్ఞాపకంగా ఈ రోజు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో అమరవీరుల స్తూపం గన్ పార్క్ వద్ద అమరవీరులకు నివాళులు అర్పించి మిలియన్ మార్చ్ డే కార్యక్రమం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రామకృష్ణ గౌడ్,ప్రధాన కార్యదర్శి చాకేటి లస్మన్న,ప్రముఖ రచయిత పుండలికరావు,కుంటాల మండల ఉద్యమకారులు ఫోరం కార్యదర్శి కిష్టయ్య పాల్గొన్నారు.

## దివ్యాంగుల వెహికిల్స్ అన్నింటికి రోడ్ టాక్స్ మినహాయింపు ఇవ్వాలి

**ప్రజాపక్షం/సారంగాపూర్:**కేంద్ర మార్గదర్శకాలు అమలు చేయాలని దివ్యాంగులు వాహన కొనుగోలు రాయితీలు లైఫ్ టాక్స్ మినహాయింపు పొందడంలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు సమగ్ర విధానం తీసుకురావాలని,కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలను అమలు చేయాలని తెలంగాన దివ్యంగుల రాష్ట్ర నాయకులు,స్పందన దివ్యంగుల నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాక్ పెల్లి సురేందర్ డిమాండ్ చేశారు.ప్రస్తుతం అమలులో ఉన్న విధానాల ప్రకారం వాహన కొనుగోలు,రిజిస్ట్రేషన్ పన్నులపై రాయితీలు పొందాలంటే వాహనం దివ్యాంగులు అనుకూలంగా ప్రత్యేకంగా మార్పులు చేయబడాలని, వాహనం దివ్యాంగుల పేరుపై రిజిస్ట్రేషన్ అయి ఉండాలని అలాగే ఆ వ్యక్తి స్వయంగా వాహనం నడపగలగాలి,ఇన్వాలిడ్ క్యారేజ్ ఎండార్స్మెంట్ ఉన్న డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని నిబంధనలు ఉన్నాయని ఈ నిబంధనల కారణంగా ఒక విచిత్ర పరిస్థితి ఏర్పడిందని వారు పేర్కొన్నారు.డ్రైవింగ్ లైసెన్స్ పొందాలంటే ముందుగా ప్రత్యేకంగా మార్చిన వాహనం అవసరం,కానీ వాహనంపై రాయితీలు పొందాలంటే ముందుగానే డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని చెప్పడం వల్ల దివ్యాంగులకు ఈ ప్రక్రియ దాదాపు అసాధ్యంగా మారుతోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. తీవ్ర వైకల్యం కలిగిన స్పైనల్ కార్డ్,ఇంజరీ, మస్కులర్ డిస్ట్రోఫీ వంటి తీవ్రమైన వైకల్యాలు ఉన్న దివ్యాంగులు స్వయంగా వాహనం నడపడం కష్టమని అయిన వారికి రవాణా సౌకర్యం అత్యంత అవసరమని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.అందువల్ల దివ్యాంగులు స్వయంగా డ్రైవింగ్ చేయాలి అనే నిబంధనలను తొలగించి,వారు డ్రైవర్ ను నియమించుకునే అవకాశాన్ని కల్పించే విధంగా సమగ్ర విధానం రూపొందించాలని చేయాలని కోరారు. అదే విధంగా దివ్యాంగుల వాహనాల రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్(ఆర్‌సి) దివ్యాంగజన్ ఓనర్ షిప్'' నమోదు చేయాలని భారత ప్రభుత్వ రోడ్డు రవాణా,జాతీయ రహదారల మంత్రిత్వ శాఖ తేదీ ఫిబ్రవరి 3,2023 న జారీ చేసిన మార్గదర్శకాలను తెలంగాణ ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని కోరారు.దివ్యాంగులకు ప్రయాణం ఒక విలాసం కాదని,అది జీవన అవసరమని పేర్కొంటూ సరళమైన మెరుగుపడతాయని ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని తెలంగాణద రాష్ట్ర నాయకులు స్పందన నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాక్ పెల్లి సురేందర్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలకు డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆలయాలకు రక్షణ కరువు

### సెక్యులరిజం అంటే ఆలయాలపై దాడులా ?



**ప్రజాపక్షం/నిజామాబాద్:**కాంగ్రెస్ ప్రభుత్వం ఆలయాలకు రక్షణ కరువైందని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్య నారాయణ అన్నారు. మంగళవారం నగరంలోని బిజెపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లా కేంద్రంలోని గోపాల్‌బాగ్ ప్రాంతంలోని పురాతన శివాలయం ఉందని, అక్కడ మూడు రోజుల క్రితం విగ్రహాలు ధ్వంసమయ్యాయన్నారు. పక్కనే 80 ఎకరాల స్థలంలో గోశాల ఉందని అక్కడ గోడకు షెడ్డు వేస్తూ కబ్జాకు పాల్పడుతున్నారన్నారు. ప్రజాప్రభుత్వం అని చెప్పే ముఖ్యమంత్రి ఎన్నికల సందర్భంగా దేవతలపై ఓట్లేసి హామీలిచ్చారన్నారు. వాటిని అమలు చేయలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలనలో హిందూ ఆలయాలపై దాడులు పెరిగాయని ఇంత జరుగుతున్నా రేవంత్ పల్లెత్తు మాట మాట్లాడటం లేదన్నారు. సెక్యులరిజం అంటే ఇదేనా ? సెక్యులరిజమంటే ఆలయాలపై దాడులు అని ప్రశ్నించారు ? దేశంలో నిజమైన సెక్యులర్ పార్టీ బిజెపి అని హిందువులే నిజమైన సెకుయలర్లు అన్నారు. ఒక వర్గాన్ని సంతోషపెట్టడానికి ప్రయత్నిస్తున్న కాంగ్రెస్ వైఖరిని ప్రజలు గమనిస్తున్నారు. అధికారం కోసం కాంగ్రెస్ దిగ్గజారిందని, కాంగ్రెస్ అంటే ముస్లింలు అని రేవంత్‌రెడ్డి చెప్పాకనే చెప్పారన్నారు. తక్షణమే కబ్జాలు తొలగించాలని అధికారులు అప్రమత్తమై చర్యలు చేపట్టాలి మా సహనాన్ని పరీక్షించవద్దని, హిందువులంతా ఏకమైతే పరిస్థితి తీవ్రంగా తీవ్రంగా ఉంటదన్నారు. ఏదైనా జరిగితే అధికారులే బాధ్యులవుతారన్నారు. కార్యక్రమంలో బిజెపి కార్పోరేటర్ లక్ష్మీ నారాయణ, నాయకులు రాజు పాల్గొన్నారు.

## కోర్టు తీర్పు అమలుపరచండి..



**ప్రజాపక్షం/బోథ్:**తెలంగాణ ఉద్యమకారుల ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు గుంజాల భాస్కర్ రెడ్డి..ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు 8 వారాల్లో ప్రతి నెల 25 వేల పెన్షన్,ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలనీ పైకోర్టు తీర్పు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని ఉద్యమకారుల ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గుంజాల భాస్కర్ రెడ్డి తెలిపారు.కోర్టు తీర్పును దృష్టిలో ఉంచుకొని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారుల కమిషన్ను ఏర్పాటు చేసి ఉద్యమకారుల డిమాండ్లను పరిశీలించాలని కోరారు.ఉద్యమకారులకు అలాగే ఉద్యమంలో పనిచేసిన విలేకరులకు ప్రతినెల 25 వేల రూపాయల పెన్షన్,ఇళ్ల స్థలాలు,ఇందిరమ్మ ఇల్లు,5 ఎకరాల భూమి,పిల్లలకు కే.జీ.టు పీ.జీ ఉచిత విద్య,బీమా సౌకర్యం,కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు కుంట వెంకటరమణ గౌడ్,దీటీ దేవిదాస్,వెంకటరమణ,ప్రకాష్

## ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలి



**ప్రజాపక్షం/లక్షెట్టిపేట:**ప్రజలకు వేసవిలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సర్పంచ్ లింగంపెల్లి లత గ్రామ పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలనలో భాగంగా మంగళవారం మండలంలోని అంకత్ పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల డంపింగ్ యార్డుతో పాటు ప్రధాన రహదారి పక్కన ఉన్న డ్రైనేజీల శుభ్రం చేసే పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రానున్నది వేసవి కాలం కాబట్టి గ్రామంలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామ ప్రజలకు ఎటువంటి సమస్య ఎదురైనా సిబ్బంది వెంటనే స్పందించి పరిష్కరించాలని స్పష్టం చేశారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గనవేని పోచ్ కుమార్, పంచాయతీ సెక్రటరీ కారుకురి ప్రదీప్ కుమార్, వార్డు సభ్యులు ఎంబడి తిరుమల, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచితంగా గాలికుంటు నివారణ టీకాలు

**ప్రజాపక్షం/కమ్మర్‌పలి:**మండల కేంద్రంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పశువులకు గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమాన్ని ఉపసర్పంచ్ కొత్తపల్లి అశోక్ ప్రారంభించారు. 37 గోజాతి, 186 గేదె జాతి పశువులకు ఉచితంగా గాలికుంటు నివారణ టీకాలు వేసినట్లు పశు వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లడుతూ ప్రతి పశువుకు తప్పకుండా టీకా వేయించుకోవాలని ఆరు నెలలకోకసారి ప్రతి పశువుకు తప్పకుండా టీకా వేయించుకోవాలని అలాగే ప్రతి ఆరు నెలలకోకసారి గాలికుంటు నివారణ టీకాలు వేయించుకోవాలని సూచించారు. జీవాలు గాలికుంటు వ్యాధి బారిన పడటంతో నోటిలో పుల్లతో చొంగ కారడం, కాలి డెక్కలలో పగుళ్లు ఏర్పడి నడవలేకపోవటం, పాల ఉత్పత్తి తగ్గిపోవటం, చూడి పశువులు అబార్షన్లు అవ్వటం వంటి లక్షణాలు ఏర్పడుతాయన్నారు. రైతులు ముందు జాగ్రత్త కోసం తప్పకుండా గాలికుంటు నివారణ టీకాలు చేయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో రైతులు, పశు వైద్య ప్రవీన్‌రెడ్డి, ఎల్‌ఎస్ఎ స్వరన్, గోపాలమిత్ర పాల్గొన్నారు.



## టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌కు పూర్ణకుంభంతో స్వాగతం

**ప్రజాపక్షం/నిజామాబాద్:**నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ ఆధ్వర్యంలో వినాయక్‌నగర్ 54 అడుగుల ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద హనుమాన్ స్వాములకు బిక్ష (అన్నప్రసాద వితరణ) కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా టిపిసిసిఅధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ పాల్గొని స్వాములతో కలిసి సామూహిక బిక్ష స్వీకరించారు. ముందుగా టిపిసిసిఅధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్‌కు పూర్ణకుంభంతో బ్రహ్మశ్రీ జోషి మధుసూదనశర్మ ఋగ్వేద ఘనాపాటి స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నగేష్‌రెడ్డి, పీసీసీ డెలిగేట్ శేఖర్‌గౌడ్, మేయర్ ఉమారాణి రమేష్, కార్పొరేటర్ మనోహర్, బంటు బలరాం, శ్రీశైలం పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎల్‌ఒసిని అందజేసిన పివిఆర్

**ప్రజాపక్షం/ఆర్మూర్:**మండలంలోని ఖానాపూర్ గ్రామానికి చెందిన బండి రవికుమార్ ఇటీవలే అనారోగ్యంతో బాధపడుతూ సర్జరీ కోసం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో జాయిన్ అయ్యారు. ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పొద్దుటూరి వినయ్ కుమార్‌రెడ్డికి సన్నిహితులు విన్నవించటంతో వారు వెంటనే స్పందిచంఇ సిఎంసహాయనిధి ఎల్ఓసీని జిల్లా ఇన్‌చార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క ద్వారా రూ.150000 ల ఎల్ఓసీని బాధిత కుటుంబ సభ్యులకు పీవీఆర్ భవన్‌లో బాధితులకు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అశోక్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సింగిరెడ్డి మోహన్, ఆర్మూర్ మండల జనరల్ సెక్రటరీ సుంకరి రవికుమార్, మేదరి లింబాద్రి, బండి సుశాంత్ పాల్గొన్నారు.

## గాలికుంటు నివారణ టీకాల పంపిణీ

**ప్రజాపక్షం/మోర్తాడ్:**నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో మంగళవారం రోజు పశుసంవర్ధక శాఖ, మోర్తాడ్ వారి ఆధ్వర్యంలో మోర్తాడ్ గ్రామంలో గల తక్కురి వాడలో పశువులకు ఉచిత గాలికుంటు నివారణ టీకాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భోగ ఆనంద్, పాడి రైతులు సవిన్, బోనగిరి మోహన్, ఉదయ్, మెడపు రెడ్డి, లక్ష్మ ణ్, ప్రసాద్, హన్మండ్లు, పశువైద్యాధికారి డా.గౌతమ్ రాజు, సిబ్బంది తేసీమ్(సహాయకుడు) ప్రభాకర్, ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ ధరలను తగ్గించాలి..

**ప్రజాపక్షం/ఖానాపూర్:**పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలని అమెరికన్ సామ్రాజ్యవాదం నశించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఖానాపూర్ పాత బస్టాండ్ వద్ద గ్యాస్ సిలిండర్ తో నిరసన తెలిపిన సిపిఐఎం నాయకులు.ఈ సందర్భంగా సిపిఐఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దుర్గం నూతన్ కుమార్ మాట్లాడుతూ అమెరికన్ సామ్రాజ్యవాదం ఇజ్రాయిల్‌తో కలిసి ఇరాన్ పై యుద్ధం చేయడానికి సిపిఐఎం వ్యతిరేకిస్తుందన్నారు.

# కట్టడి పేరుతో బలవంతపు లేఖలా?

### తల్లిదండ్రులపై ఒత్తిడి.. ఆందోళన



**ప్రజాపక్షం/చెన్నూర్:**కట్టుబాట్ల పేరుతో మహాత్మా జ్యోతిబా పూలే (ఎంజెపి) ప్రభుత్వ హాస్టల్ ఉపాధ్యాయులు మంగళవారం చేసిన ఓ నిర్వాకం స్థానికంగా తీవ్ర విమర్శలకు దారితీసింది. హాస్టల్‌లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం సంభవించినా దానికి పూర్తి బాధ్యత తల్లిదండ్రులదేనంటూ ఉపాధ్యాయులు బలవంతంగా లేఖలు రాయించుకోవడం కలకలం రేపింది. కనీస వసతులు లేని, ప్రమాదకరంగా ఉన్న భవనంలో హాస్టల్ నిర్వహిస్తూ.. బాధ్యత నుంచి తప్పుకునేందుకు ఉపాధ్యాయులు తల్లిదండ్రులపై ఒత్తిడి తెచ్చారని బాధితులు ఆరోపించారు. భవనం పక్కనే ప్రధాన రహదారి ఉందని, పిల్లలు ఆటలు ఆడుకోవడానికి లేదా బయటకు వెళ్లినప్పుడు ఏదైనా ప్రమాదం జరిగినా యాజమాన్యానికి సంబంధం లేదన్నట్లుగా లేఖలు ఇవ్వాలని కోరడంతో తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిని వ్యతిరేకిస్తూ హాస్టల్ ఎదుట తల్లిదండ్రులు ఆందోళన నిర్వహించడంతో ఉపాధ్యాయులు వెనక్కి తగ్గారు. ప్రభుత్వ హాస్టల్ నిర్వహణకు అనుకూలంగా లేని భవనంలో విద్యార్థులను ఉంచడం అధికారుల అలసత్వమేనని వారు మండిపడ్డారు. ఇప్పటికైనా హాస్టల్‌ను సురక్షితమైన భవనంలోకి మార్చి విద్యార్థులకు రక్షణ కల్పించాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు.

## మహిళా లోకపు ఆశాజ్యోతి సావిత్రిబాయి పూలే : బిసి



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:**భారతదేశ మహిళా లోకానికి ఆశాజ్యోతి,చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని నిర్మల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం నాయకులు కొనియాడారు.మంగళవారం సావిత్రిబాయి పూలే వర్ధంతిని పురస్కరించుకుని జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కోకన్వీనర్ కథరోజు అశోక్ చారి,అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ,సావిత్రిబాయి పూలే దేశ మహిళలందరికీ ఆరాధ్య దైవమని పేర్కొన్నారు.అణచివేతకు గురవుతున్న కాలంలో మహిళల చదువు కోసం ఆమె చేసిన త్యాగాలు వెలకట్టలేనివని,ఆమె పోరాట ఫలితంగానే నేడు మహిళలు అన్ని రంగాల్లో ఉన్నత స్థానాల్లో రాణిస్తున్నారని అన్నారు.ప్రతి ఆడపిల్లకు చదువు ప్రాథమిక హక్కు అని చాటిచెప్పిన వీరవనిత అమె అని గుర్తుచేశారు.అనంతరం జిల్లా కోకన్వీనర్ కొత్తూరు కిషన్ మాట్లాడుతూ,సావిత్రిబాయి పూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు.

## పిప్రి లిఫ్ట్ కు మహర్థశ పట్టుబట్టి నిధులు మంజూరు



**ప్రజాపక్షం/బైంసా:**ఇచ్చిన మాట ప్రకారం ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ రైతంగానికి సాగునీరు అందించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు.ముధోల్ నియోజకవర్గం సస్యాశామలం కావాలన్నది ఆయన కల..అందులో భాగంగా లిఫ్ట్ ఇరిగేషన్‌లకు నిధులు,చెరువుల మరమ్మత్తులకు నిధులు ఇవ్వాలని పలు మార్లు అసెంబ్లీలో ప్రస్థావించడం తో పాటు హైదరాబాద్ వెళ్ళినప్పుడల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,మంత్రుల ను కలవడం,ముఖ్య మంత్రి కి విన్నవించడం తో ఇక నియోజకవర్గానికి విన్నవించడం తో ఇక నియోజకవర్గానికి ఇరిగేషన్ లో నిధుల వరద ప్రారంభమైంది..చెరువులు,లిఫ్ట్ ల పనులు ప్రారంభం కాగా పిప్రి లిఫ్ట్ కు 77 కోట్ల నిధులు విడుదల చేస్తూ సర్కార్ జి.వో.విడుదల చేసింది.పనులు పూర్తయితే లోకేశ్వరం మండలం లోని పలు గ్రామల్లో వేలాఇ ఎకరాల్లో సాగునీరు అందనుంది.జి.వో విడుదల పట్ల రైతుల్లో హర్షం వ్యక్తం అవుతుంది.ఈ సందర్భంగా ప్రభుత్వానికి,మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి,ఇంచార్జి మంత్రికి కృతజ్ఞతలు చెప్పారు..

## ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక|| కార్యక్రమాన్ని దిగ్విజయంగా కొనసాగించాలి

### రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:**ప్రభుత్వ పథకాలు,కార్యక్రమాలు ప్రజల వద్దకు మరింత మెరుగ్గా చేరవేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న ''ప్రజా పాలనప్రగతి ప్రణాళిక'' కార్యక్రమాన్ని దిగ్విజయంగా కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు.ప్రజా పాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలుపై అన్ని జిల్లాల కలెక్టర్లు,అధికారులతో సిఎస్.హైదరాబాదు నుంచి వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు.ఈ విసిలో భాగంగా జూమ్ కాల్ ద్వారా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ..జిల్లా లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని మరింత పకడ్బందీగా కొనసాగించాలని అధికారులను ఆదేశించారు.గ్రామీణ,పట్టణ ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులు విజయవంతంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు.అన్ని కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున ప్రజలు,ప్రజాప్రతినిధులు,అధికారులు భాగస్వామ్యం కావాలని తెలిపారు.ఈ నెల 12వ తేదీన,సారంగాపూర్ మండలం చించోలి(బి) గ్రామంలోని ఆదిత్య గార్డెన్స్ లో సర్పంచులు,మున్సిపల్ కౌన్సిలర్లకు 99 రోజుల ప్రత్యేక కార్యక్రమం పై అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఇదే కార్యక్రమంలో భాగంగా పంచాయతీరాజ్,మున్సిపల్ పట్టాలపై ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పిస్తామని తెలిపారు.ఇందుకు సంబంధించి,అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఈ విసిలో అదనపు కలెక్టర్ లు వెంకటేశ్వర్లు,కిషోర్ కుమార్,సిపిఓ జీవరత్నం,డిపివో శ్రీనివాస్,మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్,ఇతర అధికారులు,సిబ్బంది.లు పాల్గొన్నారు.

## అంబకంటి విద్యుత్ సబ్ స్టేషన్‌కు రూ.2.36 కోట్ల నిధులు మంజూరు

**ప్రజాపక్షం/కుంటాల:**నిర్మల్ జిల్లా కుంటాల మండంలోని అంబకంటి గ్రామంలో నిర్మించ తలపెట్టిన విద్యుత్ సబ్ స్టేషన్‌కు రూ.2 కోట్ల 36 లక్షల నిధులు మంజూరైనట్లు ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ఒక ప్రకటనలో తెలిపారు.గ్రామాల్లో విద్యుత్ కోతలు లేకుండా,రైతులకు,ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా ఈ నిధులు వెచ్చించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.అంబకంటి పరిసర గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలఉ శాశ్వత పరిష్కారం చేపేందుకు 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌ను మంజూరు చేయించినట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా నిధులు మంజూరు చేసిన ప్రభుత్వానికి ఎమ్మెల్యే తన కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సబ్ స్టేషన్ అందుబాటులోకి వస్తే లో వోల్టేజ్ సమస్యలు తొలగిపోయి,వ్యవసాయానికి,గృహ అవసరాలకు నిరంతర విద్యుత్ సరఫరా జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## మొగడ్ దగడ్‌లో ఎడ్ల పందెం పోటీలు ప్రారంభం

**ప్రజాపక్షం / కౌటాల :**గ్రామీణ సంప్రదాయాలను, సంస్కృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని మాజీ ఎంఎల్ఏ కోనేరు కోనప్ప అన్నారు. కౌటాల మండలంలోని మొగడ్ దగడ్ గ్రామంలో మంగళవారం ఎడ్ల పందెం పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను ఆయన ముఖ్య అతిథిగా మాజీ ఎంఎల్ఏ కోనప్ప హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎడ్ల పందెం పోటీలు రైతులకు ఎంతో ఉత్సాహాన్ని, ఆనందాన్ని ఇస్తాయని పేర్కొన్నారు. ఇలాంటి పోటీల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో పరస్పర స్నేహభావం పెంపొందుతుందని తెలిపారు. రైతులకు సాగు పనుల నుంచి ఉపశమనం కలిగించేలా ఇలాంటి క్రీడలను నిర్వహించడం అభినందనీయమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎర్మ సుమన్ బాయి, ఉప సర్పంచ్ ఫాల్కే రవి, మాజీ ఎంపిటిసి బొమ్మకంటి మనీష్, పోటీ నిర్వాహకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎస్ఐ

**ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి:**ఇరాన్‌ఇజ్రాయెల్ దేశాల మధ్య జరుగుతున్న ఉద్రిక్త పరిస్థితుల్లో గాయపడ్డ కోయల్‌కర్ తిరుపతి గాయపడ్డారు. మంగళవారం తిరుపతి కుటుంబ సభ్యులను ఎస్సై అనిల్‌రెడ్డి పరామర్శించారు. మండలకేంద్రానికి చెందిన తిరుపతి జీవనోపాధి కోసం ఇజ్రాయెల్‌కు వెళ్లారు. తిరుపతి అక్కడ కేర్‌టేకర్‌గా పని చేస్తున్నారు. ఇటీవల ఇరాన్ క్షిపణి దాడి సమయంలో ఆయన తన యజమాని కారును శుభ్రం చేస్తుండగా, పేలుడు ప్రభావంతో క్షిపణి శకలాలు సమీపంలో పడటంతో క ఆరు అద్దాలు పగిలి తిరుపతికి గొంతు, దవడ వద్ద తీవ్ర గాయాలయ్యాయి. ప్రస్తుతం ఆయన అక్కడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలిసిన ఎస్సై జి.అనిల్‌రెడ్డి తిరుపతి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పి వారికి మానసికంగా బలాన్ని ఇచ్చారు.

## మెగా వైద్య శిబిరంకి అనూహ్యస్పందన..

**ప్రజాపక్షం/బోథ్:**బోథ్ పట్టణ కేంద్రం లోని మార్కెట్ యార్డ్‌లో బోథ్ గ్రామ సర్పంచ్ అన్నపూర్ణ మహేందర్ ఆధ్వర్యంలో ఏ ఆర్ కే,అదిలాబాద్ వారి సహకారం తో ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరం ను బోథ్ నియోజవర్గ ఇంచార్జీ ఆడే గజేందర్ మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలి అని ఆరోగ్యమే మహాబలం అన్నారు.ఇలాంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం చాలా అభినందనీయం అని పేద,మధ్యతరగతి వారు జిల్లా కేంద్రం కి వెళ్ళి పెద్ద పెద్ద ఖర్చు పెట్టుకోనే సోమత లేదని ఇలా ఉచిత మోగా వైద్య శిబిరాలు ఉపయోగ పగుతుంది అని తెలిపారు.కాంగ్రెస్ పదుతుంది అని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో లక్షల ఎల్ఓసి చెక్కులు,ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల ఇస్తున్నాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అన్నపూర్ణ మహేందర్ ఏ.ఆర్ కే.ఆసుపత్రి వైద్యులు సిబ్బంది.స్థానిక కాంగ్రెస్ నాయకులు,ఉప సర్పంచ్ సన్నీ రెడ్డి,బోథ్ బ్లాక్ ఆత్మచైర్మన్ గొర్ల రాజు యాదవ్ నాయకులు నరసింహ దాస్, చెట్లుమేష్, నాగేందర్, అబ్రార్ రహీముద్దీన్, అచ్చుతనందరెడ్డి, వినయ్ ధన్యవాదాలు తెలిపారు.

## చదువుతోనే ఉన్నత భవిష్యత్తు

**ప్రజాపక్షం / కాగజ్ నగర్:**విద్యార్థులు చదువుపై శ్రద్ధ పెట్టి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈస్గాం ఎస్ఐ కల్యాణ్ ఆకాంక్షించారు. మంగళవారం కాగజ్ నగర్ మండలం ఈస్గాం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను పోలీస్ సిబ్బందితో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అట్లాసులు, ఆక్స్ ఫర్డ్ నిఘంటువులను పంపిణీ చేసి మాట్లాడారు. సైన్స్, టెక్నాలజీ రంగాల్లో వస్తున్న అవకాశాలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని సూచించారు. క్రమశిక్షణతో చదువుకుని తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, కార్యదర్శి, గ్రామ పెద్దలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం / కాగజ్ నగర్:**ప్రజలు ప్రతి మంగళవారం నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ వైస్ చైర్మన్, సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ కొత్తపల్లి అనిత కోరారు. మంగళవారం కాగజ్ నగర్ పట్టణంలోని కిమ్స్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో శ్రీ కొత్తపల్లి వెంకట లక్ష్మి చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, డాక్టర్ కొత్తపల్లి అనిత పర్యవేక్షణలో జరిగిన ఈ శిబిరానికి 29 మంది హాజరయ్యారు. బాధితులను పరీక్షించిన వైద్యులు వారిలో 13 మందికి కంటి శస్త్రచికిత్స అవసరమని నిర్ధారించారు.ఈ సందర్భంగా డాక్టర్ అనిత మాట్లాడుతూ కంటి సమస్యలతో బాధపడే వృద్ధులు అధైర్యపడవద్దని, లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి సహకారంతో ఉచితంగా ఆపరేషన్లు చేయిస్తామని హామీ ఇచ్చారు. గతంలో ఆపరేషన్ చేయించుకుని లబ్ధి పొందిన వారు మరికొంత మంది బాధితులను ప్రోత్సహించాలని సూచించారు. పేద ప్రజల కోసమే నిరంతరం ఈ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆప్తమలజిస్ట్ శ్రీనాథ్, ఐ క్యాంప్ ఇన్చార్జి గోపి పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధే తమ లక్ష్యం సర్పంచ్ మనీషా సంజీవ్

**ప్రజాపక్షం/ఆర్మూర్:**మండలంలోని నూతన గ్రామపంచాయతీగా ఏర్పడ్డ పల్లె(హరిపూర్) గ్రామంలో బుధవారం గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామసభను ఘనంగా నిర్వహించారు. గ్రామసభలో సభ్యులు మాట్లాడిన ప్రతి అంశాన్ని పరిశీలించి నియోజకవర్గ ఇన్చార్జి పొద్దుటూరి వినయ్‌కుమార్‌రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్కె చిన్నారెడ్డి దృష్టికి తీసుకెళ్లి వారి సహకారంతో దశల వారిగా గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని భరోసానిచ్చారు. గ్రామసభకు హాజరైన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అందరూ కలిసికట్టుగా పని చేస్తేనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. వెటర్నరీ డాక్టర్ రాజేశ్వర్, జీపీఓ జక్కా శ్రావణ్, వార్డు మెంబర్లు బేరచంద్రశేఖర్, ఎల్కా శాంతి, మాధురి, లావణ్య,మధుమిత, సర్దా సంతోష, ఆశావవర్కర్ జ్యోతి, లైన్‌మెన్ రాజు, డీలర్ గణేష్, సర్దా గంగాధర్, సుధాకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహిళల సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత

**ప్రజాపక్షం/నస్పూర్:**తెలంగాణ రాష్ట్రంలో మహిళల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వేడుకలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధి కోసం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా సౌర విద్యుత్ ప్లాంట్లు, పెట్రోల్ బంకుల నిర్వహణ, ఇందిరా శక్తి క్యాంటీన్లు, పెరటి కోళ్ల పెంపకం వంటి వ్యాపారాల్లో ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాయితీ గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలు వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నాయని పేర్కొన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా స్వయం సహాయక సంఘాల సభ్యులను పాఠశాలల అభివృద్ధిలో భాగస్వాములను చేయడం వల్ల జిల్లాలో విద్యార్థుల సంఖ్య 3 శాతం పెరిగిందని, రాష్ట్రంలోనే మంచిర్యాల జిల్లా ముందంజలో ఉందని కలెక్టర్ వివరించారు. 15 ఏళ్ల బాలికలకు భవిష్యత్తులో క్యాన్సర్ రాకుండా ప్రభుత్వం హెచ్ పి వి వ్యాక్సిన్ ఉచితంగా అందిస్తోందని




తెలిపారు. ఆరోగ్య మహిళ పథకం ద్వారా మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి దీర్ఘకాలిక వ్యాధుల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేస్తూ మహిళలను అన్ని రంగాల్లో ముందంజలో ఉంచేందుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, పౌర సంబంధాల అధికారి కృష్ణమూర్తి, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్, లక్సెట్టిపేట మున్సిపల్ చైర్ పర్సన్ అంజలి, వైస్ చైర్ పర్సన్ రాజేశ్వరి, వివిధ శాఖల అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాల కార్మికులకు వేతనాలు అమలు చేయాలి

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:**నిర్మల్ జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనాలు అమలు చేయాలని,వారిపై జరుగుతున్న శ్రమదోపిడీని అరికట్టాలని సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్(సీఐటీయూ)జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్ డిమాండ్ చేశారు.ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.జిల్లాలోని మెజారిటీ ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఆయాలు,అటెండర్లు,స్వీపర్లు,వాచ్‌మన్‌లు,డ్రైవర్లకు అత్యల్ప వేతనాలు చెల్లిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం వీరికి నెలకు కేవలం రూ.4000 నుండి 9000 వరకు మాత్రమే ఇస్తున్నారని,డ్రైవర్లకు రూ.12,000 లోపు చిన్న పాఠశాలల్లోని టీచర్లకు రూ.15,000 లోపే జీతాలు ఇస్తూ యాజమాన్యాలు వెట్టిచాకిరీ చేయించుకుంటున్నాయని విమర్శించారు.కనీస వేతనాలు అమలు చేయాల్సిన బాధ్యత యాజమాన్యాలపై ఉన్నప్పటికీ,వారు నిబంధనలను బేఖాతరు చేస్తున్నారని సురేష్ మండిపడ్డారు.వేతనాలతో పాటు పీఎఫ్,ఈఎస్ఐ వంటి సామాజిక భద్రతా సౌకర్యాలు




కల్పించడం లేదని,రోజుకు 9 నుండి 10 గంటల పాటు పని చేయిస్తూ కార్మికులకు ఇబ్బందులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు.పండుగ సెలవులు,బోనస్,ఉద్యోగ భద్రత వంటి కనీస హక్కుల గురించి ప్రశ్నిస్తే ఉద్యోగాల నుండి తొలగిస్తామని బెదిరించడం అన్యాయమని అన్నారు.జిల్లా కార్మిక శాఖ అధికారులు వెంటనే స్పందించి ప్రైవేట్ పాఠశాలల్లో తనిఖీలు నిర్వహించాలని కోరారు.కార్మికులకు చట్టబద్ధమైన వేతనాలు,సౌకర్యాలు కల్పించని పక్షంలో సీఐటీయూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

# గోవదశాలతో గోసపడుతున్నాం సారూ

**ప్రజాపక్షం/ఖానాపూర్:**ఇళ్ల మధ్యలో గోవదశాల ఉండటం వలన అనారోగ్యాలతో ఇబ్బందులు పడుతున్నాం.ఖానాపూర్ మున్సిపల్ పరిధిలోని మూడో వార్డు నాలుగో వార్డో గల కాలనీవాసులు తెలిపారు.ఖానాపూర్ పట్టణంలో గల సాయినగర్,శ్రీ రాంనగర్ లో గల కాలనీ వాసులు మాట్లాడుతూ మా కాలనిలా మధ్యలో గోవధశాల ఉండడంతో ప్రతిరోజు ఇబ్బంది పడుతున్నామని,సాయి నగర్ ప్రాంతంలో జంతు వదశాల ఉందని అక్కడ చెంతులను కలవడంతో జంతు వ్యర్థాలను కుక్కలు,పందులు నోటకరచుకువచ్చి ఇండ్ల మధ్య వేస్తున్నాయని వాటిని వధించేవారు కూడా సదర్ మట్కా కెనాల్ పక్కనగల తుమ్మ చెట్లలో వాటి వ్యర్థాలను పాడవేయడం జరగుతుందని,అవి కుళ్ళిపోయి వాటి నుండి వచ్చె దుర్వాసనతో ఎన్నో రకాలుగా అనారోగ్యా పాలవతున్నామని కాలుష్యం వల్ల వచ్చే వాసన వలన వాంతులు,గోవర్ధశాలలో వాదించిన జంతువుల రక్తం మురికి కాలువల నుండి పొలాలకు పారే నీటిలో కలుస్తుందని,ఆ కాల్వ పక్కన మా యొక్క ఇండ్లు ఉండడంతో ఆ దుర్వాసన భరించలేకపోతున్నామని,ఈ విషయంపై గతంలో కలెక్టర్ కార్యాలయంలో విన్నవించగా వెంటనే స్పందించి వారు ఇచ్చిన ఆదేశాల ప్రకారం గోవధ నిర్వాహకులకు పట్టణ సరిహద్దు ప్రాంతంలో వసతులు కల్పిస్తామని చెప్పిన,ఇప్పటివరకు అలాంటి చర్యలు తీసుకోలేదని,ఇప్పటికైనా తమ సమస్యను పరిష్కరించాలని మరోమారు వేడుకుంటున్నామని మున్సిపల్ కమిషనర్ కి గోవర్ధశాలను మార్చాలని వినతి పత్రం అందజేసి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో తమ కాలనీలను పరిశుభ్రంగా ఉంచి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని విన్నవించుకుంపటన్నమని తెలిపారు.ఈ వినతి పత్రం అందజేసిన వారిలో ఆయా కాలనీ వాసులు మాదాసు మురళి,గడ్డమీది ప్రదీప్,మాదాసు నాగరాజు,జి.వినోద్,ఎస్.రాజేందర్ తదితరులు ఉన్నారు.

## గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

**ప్రజాపక్షం/పెంచికల్‌పేట్:**మండల కేంద్రంలో వార్డు సభ్యులకు ఐదు రోజుల పాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం ముగిసింది. ఎల్కపల్లి రైతు వేదికలో జరిగిన ముగింపు కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో పారిశుధ్యం, వీధి దీపాలు, తాగునీటి సరఫరా వంటి కనీస అవసరాలపై వార్డు సభ్యులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రజాప్రతినిధులు కృషి చేయాలని, ముఖ్యంగా వేసవి దృష్ట్యా గ్రామాల్లో తాగు నీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా బొంబాయిగూడ, చెడ్వాయి,ఆయన సందర్శించి, అక్కడ పారిశుధ్య పరిస్థితులు, నర్సరీలు, నూతనంగా నిర్మిస్తున్న పంచాయతీ భవనాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఆల్బర్ట్, డిఎల్‌పిఒ హరి ప్రసాద్, ఎంపిఒ మహేందర్, సర్పంచ్‌లు ఉమా మహేష్, కృష్ణవేణి, రాంచందర్, శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు నరేష్, ట్రైనర్స్ తుకారాం, గణేష్, భాస్కర్ పాల్గొన్నారు.

## ‘ప్రజా పాలన’‘ఆరు గ్యారంటీల’పై సమీక్షా సమావేశం..

**ప్రజాపక్షం/దిలావర్‌పూర్:**జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం,ఈరోజు మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులు, సర్పంచులతో సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమమైన 99 రోజుల ప్రజా పాలన పురోగతి, ఆరు గ్యారంటీల పథకాల అమలు తీరుపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి ఇ. శంకర్ మాట్లాడుతూ,ప్రజాపాలనలో భాగంగా అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి,అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఆరు గ్యారంటీల పథకాలు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. గ్రామ స్థాయిలో సర్పంచులు,అధికారులు సమన్వయంతో పనిచేసి, పథకాల అమలులో ఎలాంటి ఆలస్యం జరగకుండా పారదర్శకత పాటించాలని సూచించారు.ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ 99 రోజుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో ఎంపీడీవో అరుణ రాణి, ఎంపీ ఓ గోవర్ధన్,ఆయా శాఖల అధికారులు సర్పంచులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచేందుకు పోటీ పరీక్షలు దోహదం

**ప్రజాపక్షం/చెన్నూరు:**పోటీ పరీక్షలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి తీసుకెళ్తాయని చెన్నూరు మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ అన్నారు. భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్ బహుమతుల ప్రధానోత్సవం చెన్నూరులో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన విద్యార్థులకు మెమెంటోలు అందజేసి మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రకాల పోటీ పరీక్షలకు సిద్ధమవుతూ తమ భవిష్యత్తును బలంగా నిర్మించుకోవాలని సూచించారు. యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, ప్రభుత్వ సెకండరీ పాఠశాల చెన్నూరు, కృష్ణవేణి హై స్కూల్, చిన్నమున్సి హై స్కూల్, సేజ్ హై స్కూల్ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలు పారదర్శకంగా నిర్వహించాలి: కలెక్టర్ హరిత

**ప్రజాపక్షం / కౌటాల:**జిల్లాలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలను పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించాలని కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె. హరిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కౌటాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించిన కలెక్టర్, ఎంత మంది విద్యార్థులు గైర్హాజరయ్యారో చీఫ్ సూపరింటెండెంట్‌ను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరగాలని సూచించారు. ఎండ తీవ్రత దృష్ట్యా పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థులకు తాగు నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. విద్యార్థులు ఇబ్బందులు పడకుండా అన్ని వసతులు కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సూపరింటెండెంట్లు, ఇన్విజిలేటర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## సరస్వతీ శిశు మందిర్ పాఠశాలకు లక్ష రూపాయలు విరాళం..

**ప్రజాపక్షం/భైంసా:**శ్రీ సరస్వతీ శిశు మందిర్ గుజిరిగల్లి భైంసా పాఠశాలకు కి.శే.యస్.రాంనాథ్ నాన్న జ్ఞాపకార్థం అదనపు తరగతిగదుల నిర్మాణం నిమిత్తం 1 లక్ష రూపాయలు విరాళంవారి కుమారుడు శ్రీ సట్లవార్ మహేష్(పద్మశాలి సంఘం అధ్యక్షుడు),(నిర్మల్ జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షుడు) జిల్లా కార్యదర్శి పురస్తు గోపాల్ కిషన్ కమిటీ సభ్యులు,అందించడం జరిగింది.వారు మాట్లాడుతూ శ్రీ సరస్వతీ శిశు మందిరాలు నాటి నుండి నేటి వరకు సాంస్కర వంతమైన విద్యకు పెద్ద పీట వేస్తున్నాయి.శిశు మందిర్ పాఠశాలలు విద్యాతో పాటు విలువలు పెంచెల బోధనలో కృషి చేస్తున్నాయి,అని అన్నారు.వారు మార్గదర్శనం చేస్తున్నాయని తెలిపారు.మంచి సంస్కృతి మరిచి పోయి, పాశ్చాత్య సంస్కృతికి,అలవాటు పాడున్నమని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ కార్యదర్శి,తోట రాము సహకార్యదర్శి ముత్య వార్ రాజ్ గంగాధర్ కోశాధికారి,రాముల గంగాధర్ పాల్గొన్నారు.

# రాయికల్ మండలంలో అభివృద్ధి పనులు పరిశీలన

**ప్రజాపక్షం/రాయికల్:** రాయికల్ మండల కేంద్రంలో పారిశుధ్య పరిస్థితులపై ప్రత్యేక దృష్టి – ఇటిక్యాల గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్, అంగన్‌వాడి,పాఠశాల నిర్మాణ పనులను మంగళవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రధాన రహదారులు, కాలనీలు, మార్కెట్ ప్రాంతాలు మరియు ప్రజా ప్రదేశాల్లో నిర్వహిస్తున్న శుభ్రత కార్యక్రమాలను పరిశీలించి, ఎక్కడా చెత్త పేరుకుపోకుండా నిరంతరం శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. పట్టణ ప్రజలకు శుభ్రమైన మరియు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడం కోసం పారిశుధ్య పనులను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.అనంతరం మండలంలోని ఇటిక్యాల గ్రామాన్ని సందర్శించిన కలెక్టర్ అక్కడ నిర్మాణ దశలో ఉన్న హెల్త్ సబ్ సెంటర్, అంగన్‌వాడి కేంద్రం మరియు జెడ్పిహెచ్‌ఎస్ పాఠశాల భవనాల పనులను పరిశీలించారు. చేపడుతున్న నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని, ప్రజలకు త్వరితగతిన ఆరోగ్య, విద్యా సేవలు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్యం, విద్య మరియు పోషకాహార సేవలను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అధికారులు సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. పనుల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ సమయపాలనతో పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డి ఈ వో కె. రాము, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్, ఎంపీడీఓ, మున్సిపల్ చైర్మన్, స్థానిక సర్పంచ్, స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## మాల మహానాడు అధ్యక్షునిగా చాట్ల ప్రశాంత్

**పెగడపల్లి/ప్రజాపక్షం :** మండల కేంద్రంలో మాల మహానాడు గ్రామ శాఖ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ శాఖఅధ్యక్షునిగా చాట్ల ప్రశాంత్, ఉపాధ్యక్షునిగా సంకెళ్ల రవి, ప్రధాన కార్యదర్శిగా మేరుగు విజయ భాస్కర్, సలహాదారుగా చాట్ల నర్సయ్య, కార్యవర్గ సభ్యులుగా సిరిసి మల్లేశం, సిరిసి సత్తయ్య, మేరుగు మాణిక్యం, గొర్రె కమలాకర్, కట్టకోల అరవింద్, కుక్కల బాలయ్య, గరిగె సంజీవ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భం గా నూతన అధ్యక్షులు ప్రశాంత్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వహిస్తానని, గ్రామంలోని మాల సామాజిక వర్గ సమస్యల పరిష్కారానికి, ఐక్యమత్యానికి పెద్దపీట వేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, సంఘం కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలి

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** రైతులు ఆయిల్ పామ్ ,సాగుకు ప్రాధాన్యం ఇస్తూ ఆర్థికంగా బలోపేతం కావాలని ఉద్యాన అధికారి అర్చన పేర్కొన్నారు.మంగళవారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలో రైతులు సాగు చేస్తున్న ఆయిల్ పామ్ తోటలను ఉద్యాన అధికారి అర్చన సందర్శించి పరిశీలించారు.ముఖ్యంగా రెండు నుంచి మూడు నెలల్లో గెలలు రాబోయే తోటలను సందర్శించి ఎరువుల యాజమాన్యం పద్ధతుల గురించి రైతులకు ఆమె వివరించారు . అదేవిధంగా నీటి యాజమాన్య పద్ధతులను కూడా పాటించాలని రైతులను కోరారు. ఫ్యాక్టరీ విషయంలో రైతులు ఆందోళన చెందవద్దని తప్పకుండా ఆయిల్ పామ్ కంపెనీ వారు ప్రభుత్వం నిర్దేశించిన ధరకు రైతుల వద్ద గెలలను కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నారని ఆమె వివరించారు.ఆయిల్ ఫామ్ పంట సాగు చేసుకోవడానికి ఉద్యాన శాఖ అనే రకాల సబ్సిడీను అందిస్తుందని దాదాపుగా ఒక ఎకరానికి 50వేల రూపాయల వరకు సబ్సిడీ అందించడం జరుగుతుందని ఆమె అన్నారు . ఆయిల్ ఫామ్ పంట సాగు చేసి ఈ సంవత్సరంలో రాబోయే రెండు మూడు నెలల్లో కోయడానికి సిద్ధంగా ఉన్న రైతులను క్షేత్ర సందర్శనానికి తీసుకువెళ్లాలని యోచిస్తున్నామని రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన విస్తరణ అధికారి వంశీ కృష్ణ, డ్రిప్ సిగ్నెట్ కంపెనీ ప్రతినిధి దేవేందర్ రెడ్డి, కుమార్,కంపెనీ డి సి ఓ సురేష్ ,లోహియా ఫీల్డ్ ఆఫీసర్ సంజీవ్,రైతులు నోముల స్వామి రెడ్డి, మునిందర్ పాల్గొన్నారు.

## ప్రజల భాగస్వామ్యంతోనే ప్రజా పాలన

**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** ప్రజల భాగస్వామ్యంతోనే ప్రజా పాలన విజయవంతం కానుందని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రజా పాలనప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని మంగళవారం 47, 14వ వార్డుల్లో నిర్వహించారు. చైర్ పర్సన్ వాణి హాజరై పారిశుధ్య పనులను పరిశీలించి అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తడి, పోడి చెత్తను వేరు చేసి పారిశుధ్య సిబ్బందికి అందించాలన్నారు. అనంతరం డంపింగ్ యార్డును చైర్ పర్సన్ సందర్శించారు. ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని అరికట్టి జగిత్యాలను స్వచ్ఛ జగిత్యాలగా తీర్చిదిద్దాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ జీనత్ పర్వీన్ మున్నా, కౌన్సిలర్ బొల్లారపు స్వప్న, కమిషనర్ స్పందన, , శానిటరీ ఇన్స్‌పెక్టర్ లత తదితరులు ఉన్నారు.



## అధికారులు ప్రజాసేవకుల అధికార పార్టీ తొత్తుల

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** మండలంలో పనిచేస్తున్న కొందరు అధికారులు ప్రజల కోసం సేవ చేయాలి తప్ప అధికార పార్టీ నాయకులకు తొత్తులుగా పనిచేయకూడదు అని బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు రాఘవపేట సర్పంచ్ తోట శ్రీనివాస్ అన్నారు.మండల స్థాయి అధికారులు ప్రోటోకాల్ మరిచి విధులు నిర్వహిస్తుండడం సిగ్గుచేటని నిరసిస్తూ తహసిల్దార్ కార్యాలయం ముందు మంగళవారం నిరసన చేపట్టి తాసిల్దార్ శ్రీనివాస్ వినతి పత్రాన్ని అందించారు.ఈ మేరకు శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల ఆరో తారీఖున ప్రోటోకాల్ ప్రకారం అధికారుల సమక్షంలోనే ఏర్పాటుచేసిన ఐకెపి వివోఏ భవనాల నిర్మాణానికి ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ భూమి పూజ చేశారని, తిరిగి అదే అధికారులు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగారావు తో కలిసి మళ్ళీ అదే భవనాలకు భూమి పూజ చేయడం సిగ్గుచేటని అన్నారు. నియోజకవర్గ ప్రజలఆశీస్సులతో ఎమ్మెల్యేగా గెలుపొందిన సంజయ్ ప్రోటోకాల్ ప్రకారం భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారని ఎలాంటి ప్రోటోకాల్ లేని నర్సింగ్ రావు భూమి పూజ ఎలా చేశారని ప్రశ్నించారు. రాజ్యాంగాన్ని మరిచి నరసింగరావు రాజ్యమేలుత అంటే చూస్తూ ఊరుకునే రోజులు కావని , సర్పంచ్లకు తెలియకుండా ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్ పత్రాలు ఎలా అందిస్తారని అధికార పార్టీకి అధికారులు తొత్తులుగా పనిచేస్తే అనుకుంటే తక్షణమే మండలం విడిచి వేరే చోటికి బదిలీ చేయించుకోవాలని లేకుంటే తమ ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందని ప్రోటోకాల్ విషయంలో ఎంతటి పోరాటంకైనా తాము సిద్ధమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్, మాజీ ఏఎంసి చైర్మన్ నర్సయ్య ,వైస్ చైర్మన్ శరత్,సర్పంచు లక్ష్మ ణ్, ఆదిరెడ్డి, డీలర్ మల్లయ్య, లింగస్వామి రాజారెడ్డి నాగరాజు జవహర్లాల్ రాజేష్, హైదర్, జైపాల్ రెడ్డి, రాజేష్, అరవింద్ లక్ష్మ ణ్, తదితరులు ఉన్నారు.



## మొదటి ర్యాంక్ వస్తే 10 వేల నగదు బహుమతికి హామీ




**ప్రజాపక్షం/రాయికల్ :** రాయికల్ మండలంలోని తాట్లవాయి గ్రామం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పాలెపు రక్షిత మంగళవారం పదవతరగతి విద్యార్థులకు పరీక్ష పెన్నులు ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలు మంచిగా రాసి మీ తల్లితండ్రులకు గురువులకు మన గ్రామానికి మంచిపేరు తేవాలని మండల స్థాయి ఫస్ట్ వచ్చిన విద్యార్థికి 10000 రూపాయల నగదు బహుమానం ఇస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఉపసర్పంచ్ మారు పాక నారాయణ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని మన గ్రామానికి, కన్న తల్లితండ్రులకు విద్యానేర్పిన గురువులకు గొప్ప పేరు తీసుకు రావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిరుమల్ నాయక్,రాగి శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు. భోగ రమేష్ వి ఎస్ ఎస్ చైర్మన్ ఆకుల శేఖర్, మాజీ గ్రామ వార్డు మెంబర్స్ పాలెపు సురేష్ చిట్యాల గంగాధర్. రాజోల్ల మహిపాల్.. చిట్యాల మల్లేశం,పాఠశాల యాజమాన్యం నూతి కట్ల సత్యం, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ , పాల్గొన్నారు.

## విద్యార్థులతో మాక్ పార్లమెంట్

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రధానోపాధ్యాయులు రాజన్న ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో విద్యార్థులతో మాక్ పార్లమెంట్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు స్పీకర్, వివిధ శాఖల మంత్రులు, పార్లమెంట్ సభ్యులుగా మారి అధికారపక్షం,ప్రతిపక్షం తరపున చర్చలు జరిపారు. వివిధ చట్టాలు, బిల్లులు పార్లమెంట్‌లో ఎలా చర్చించి ఆమలులోకి తీసుకొస్తారో ప్రత్యక్షంగా ప్రదర్శించి తోటి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు రాజన్న మాట్లాడుతూ భారత దేశం గొప్ప ప్రజాస్వామ్య దేశమని, ప్రజాస్వామ్య విలువలను కాపాడే బాధ్యత భావి భారత పౌరులైన విద్యార్థులపై ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో బైక్ నడిపి యువకుడి మృతికి కారణం

**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనం నడిపి ఒక యువకుడి మృతికి కారణమైన కేసులో జగిత్యాల జిల్లా కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. నిందితుడికి 8 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించడంతో పాటు, లైసెన్స్ లేని వ్యక్తికి వాహనం ఇచ్చిన బైక్ యజమానికి రూ.20 వేల జరిమానా విధిస్తూ జిల్లా ప్రధాన సెషన్స్ జడ్జి శ్రీమతి రత్న పద్మావతి తీర్పు వెలువరించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 2022 ఆగస్టు 9న మెట్పల్లి మండలం వెంపేట గ్రామానికి చెందిన మరంపెల్లి నవీన్ కుమార్ మద్యం సేవించి, తన బంధువు మరంపెల్లి అంజయ్యకు చెందిన రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ (TS21L3365) బైక్‌ను తీసుకొని అతివేగంగా యూసుఫ్‌నగర్ వైపు వెళ్తుండగా ప్రమాదం జరిగింది. యూసుఫ్‌నగర్ క్రాస్ రోడ్ వద్ద ఎదురుగా వస్తున్న హెచ్‌ఎఫ్ డీలక్స్ బైక్‌ను ఢీకొట్టడంతో గుండంపల్లి గ్రామానికి చెందిన శివరాత్రి సాగర్ (22) అక్కడికక్కడే మృతి చెందగా, అతని తల్లి లక్ష్మి తీవ్రంగా గాయపడ్డారు.ఈ ఘటనపై మృతుడి తండ్రి శివరాత్రి రాములు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మల్లాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. మెట్పల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎల్. శ్రీను కేసును దర్యాప్తు చేసి, నిందితుడి రక్త నమూనాలను ఫోరెన్సిక్ పరీక్షలకు పంపించారు. పరీక్షల్లో నిందితుడు మద్యం సేవించినట్లు నిర్ధారణ కావడంతో పాటు, డ్రైవింగ్ లైసెన్స్ లేకపోయినా వాహనం ఇచ్చినందుకు బైక్ యజమానిపై కూడా అభియోగాలు నమోదు చేసి కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు.సాక్షులను విచారించిన కోర్టు నిందితుడు A1 నవీన్ కుమార్ (డ్రైవర్) కు 8 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10,000 జరిమానా విధించింది. అలాగే A2 అంజయ్య (వాహన యజమాని) కు లైసెన్స్ లేని వ్యక్తికి వాహనం ఇచ్చినందుకు రూ.20,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడపడం కేవలం ట్రాఫిక్ నియమాల ఉల్లంఘన మాత్రమే కాకుండా ప్రాణాంతక ప్రమాదాలకు దారి తీసే చర్య అని హెచ్చరించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదాలకు కారణమైతే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే వాహన యజమానులు తమ వాహనాలను ఎవరికి ఇస్తున్నారో జాగ్రత్తగా పరిశీలించుకోవాలని సూచించారు.కేసును సమర్థంగా దర్యాప్తు చేసి నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన మెట్పల్లి సి.ఐ ఎల్. శ్రీను, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సి.హెచ్. రామకృష్ణ రావు, సి.ఎం.ఎస్ ఎస్.ఐ శ్రీకాంత్, కానిస్టేబుల్ కిరణ్ కుమార్,కోర్టు కానిస్టేబుల్ రంజిత్ కుమార్లను జిల్లా ఎస్పీ అభినందించారు.

## ఉపాధ్యాయులను గౌరవించే విద్యార్థులకే మంచి భవిష్యత్తు

**ప్రజాపక్షం/రాయికల్ :** ఉపాధ్యాయులను గౌరవించే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని మహితాపూర్ సర్పంచ్ తలారి నాగమణి అన్నారు. రాయికల్ మండలం మైతాపూర్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన వీడ్కోలు సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె చిన్నతనం క్రమశిక్షణ అలవార్చుకోవాలని సూచించారు.బాగా ఎక్కువ మార్కులు సాధించ మండల టాపర్లు గా నిలవాలని అన్నారు .ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. తొమ్మిదో తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు ముక్కాల మోహన్ రెడ్డి, ఎంపిపి చైర్మన్ శ్యామల,నాయకులు తలారి రాజేష్,వేముల మధు, కల్లకోట కార్తీక్, వేముగంటి గిరిధర్,అంతడుపుల గంగారాజం, సిద్దె గంగారాజం,కొండూరి రజనీకాంత్, రాపర్తి నర్సయ్య,విద్యార్థులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

ప్రజాపక్షం/గొల్లపల్లి : లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. మంగళవారం జగిత్యాల గొల్ల పల్లి మండలంలోని లొత్తునూరు గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ జగిత్యాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలోని అట్టడుగు వర్గాలకు లయన్స్ క్లబ్ అందిస్తున్న సేవలను కొనియాడారు. ముఖ్యంగా అంధత్వ నివారణే లక్ష్యంగా ఉచిత కంటి వైద్య పరీక్షలు, చికిత్సలు అందిస్తున్నట్లు ఆమె తెలిపారు.లయన్స్ క్లబ్ సేవలను మరింత విస్తరించేందుకు కృషి చేయాలని సభ్యులకు సూచించారు.ఈ కార్యక్రమంలో తాటిపాముల వినోద్ కుమార్, డి సి ఎం సి లయన్స్ క్లబ్ జగిత్యాల్, వడ్లగట్ల శంకర్ అధ్యక్షులు, గుండేటి గంగాధర్ ప్రధాన కార్యదర్శి, సామల శ్రీహరి కోశాధికారి మరియు లయన్స్ క్లబ్ సభ్యులు గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు




ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం : జగిత్యాల ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పదో తరగతి విద్యార్థులకు తొమ్మిదో తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి బండారి మధు హాజరై మాట్లాడుతూ జీవితంలో ప్రతి దశలో వీడ్కోలు సహజమని, పదో తరగతి పరీక్షలను భయాందోళనలు లేకుండా రాసి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు. అంతకుముందు విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బద్దం గోపి, ఉప సర్పంచ్ నాంపల్లి రమేష్, హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు రాజన్న, కాంగ్రెస్ నాయకులు వంశీ, ఎస్సి, బిసి హాస్టల్ వార్డెన్లు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శతాధిక వృద్ధురాలి మృతి

ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ : జగిత్యాల జిల్లా కేంద్రంలోని అరవింద్ నగర్‌కు చెందిన అర్పెల్లి అమృతాభాయి(101) అనే శతాధిక వృద్ధురాలు మంగళవారం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. దీంతో కుటుంబ సభ్యులు మృతదేహాన్ని రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, మంచాల కృష్ణ, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సమక్షంలో కరీంనగర్ మెడికల్ కళాశాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మానవ శరీర దానం అనేది హర్షించదగ్గ విషయమన్నారు. దానం చేసిన మృత శరీరాలను వైద్య విద్యార్థులు శరీర నిర్మాణ శాస్త్రాన్ని అధ్యయనం చేయడానికి ఉపయోగిస్తారన్నారు. అనంతరం పార్థివ దేహానికి ఎమ్మెల్యే నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమిండ్ల శ్రీనివాస్,చకినం కిషన్, పులి శ్రీధర్, బొడ్ల జగదీష్, కుటుంబ సభ్యులు నరేందర్, పురుషోత్తం, రాజేంద్ర ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఎస్సై కిరణ్ కుమార్



ప్రజాపక్షం/పెగడపల్లి : నేటి సాంకేతిక యుగంలో విద్యార్థులు సైబర్ నేరాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అప్రమత్తతతోనే అక్రమాలకు అడ్డుకట్ట వేయవచ్చని పెగడపల్లి ఎస్సై కిరణ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ నేరాలు, రోడ్డు భద్రత మరియు మాదకద్రవ్యాల వినియోగంపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని, వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మైనర్లు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. అలాగే, మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఏదైనా ఆపద కలిగితే వెంటనే 100 నంబర్‌కు ఫోన్ చేసి పోలీసుల సహాయం పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగంపల్లి లచ్చయ్య, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ తోటల పరిశీలన



ప్రజాపక్షం/రాయికల్ : రాయికల్ మండలం బోర్నపల్లి గ్రామంలోని కోతకు వచ్చే ఆయిల్ పామ్ తోటలను మంగళవారం జగిత్యాల నియోజకవర్గ ఉద్యాన అధికారి కందుకూరి స్వాతి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 202223 సంవత్సరంలో నాటిన ఆయిల్ పామ్ తోటలు ఈ సంవత్సరం మే, జూన్ నెల నుండి కోతకు రావడం జరుగుతుందని అన్నారు.ప్రస్తుతం టన్ను ఆయిల్ పామ్ గెలల ధర రూ. 21500 / ఉందని తెలిపారు. గెలల పక్వ దశను గుర్తించడం, కోత సమయంపై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. పూత మొదలు నుండి గెల కోతకు వచ్చేసరికి 6 నెలల సమయం పడుతుందని, కాయలు అపరిపక్వ దశలో నలుపు రంగులో ఉంటాయని, పక్వానికి వచ్చిన తర్వాత ఆరంజ్ రంగులోకి మారి గెలల నుండి 2 లేదా 3 పండ్లు రాలి కింద పడిపోయినప్పుడు గెలల కోత చేపట్టాలని సూచించడం జరిగింది. కాపుకు వచ్చిన తోటల్లో నీటి ఎద్దడి లేకుండా చూడాలని ప్రతి చెట్టుకు రోజుకు 250300 లీటర్ల నీటిని డ్రిప్ ద్వారా అందించాలని సూచించారు.గెలల కోత పై రైతులకు శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన విస్తరణ అధికారి రాజేష్, కుమార్ డ్రిప్ కంపెనీ సిబ్బంది తిరుపతి మరియు రైతులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ దేవాలయంలో రూ.57,860 ఆదాయం




ప్రజాపక్షం/మెట్‌పల్లి : జగిత్యాల జిల్లా, మెట్పల్లి మండలం, వెల్లుల్ల గ్రామంలోని శ్రీ ఎల్లమ్మ దేవాలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఈరోజు మంగళవారం. వచ్చిన ఆదాయ వివరాలను దేవాలయ అధికారులు వెల్లడించారు. ఈరోజు వివిధ సేవా టికెట్ల ద్వారా వచ్చిన ఆదాయం రూ. 48,401/ (అక్షరాల: నలభై ఎనిమిది వేల నాలుగు వందల ఒక రూపాయలు)గా నమోదు అయింది. అదేవిధంగా అమ్మవారి హుండీలు విప్పి లెక్కించగా వచ్చిన ఆదాయం రూ. 9,459/ (అక్షరాలు: తొమ్మిది వేల నాలుగు వందల యాభై తొమ్మిది రూపాయలు)గా నమోదైంది. దీంతో ఈరోజు మొత్తం ఆదాయం రూ. 57, 860/ (అక్షరాలు: యాభై ఏడు వేల ఎనిమిది వందల అరవై రూపాయలు)గా వచ్చింది. అలాగే మిశ్రమ వెండి 7 గ్రాములు (అక్షరాలు: ఏడు గ్రాములు) లభించాయి.ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ డిప్యూటేషన్ సిబ్బంది కల్వకుంట్ల అనిల్ రావు, కూకట్ల రాజేందర్, మైత శ్యామల పాల్గొన్నారు. మెట్పల్లి పోలీస్ శాఖ సిబ్బంది భక్తులు మరియు ప్రయాణికులకు ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పర్యవేక్షణ చేపట్టారు.అమ్మవారికి మొక్కులు చెల్లించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ నిర్వహణను సమర్థవంతంగా నిర్వహించినట్లు దేవాలయ కార్యనిర్వహణ అధికారి కే. కాంత రెడ్డి తెలిపారు.

## మొదటి ర్యాంక్ వస్తే 10 వేల నగదు బహుమతికి హామీ



ప్రజాపక్షం/రాయికల్: రాయికల్ మండలంలోని తాట్లవాయి గ్రామం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పాలెపు రక్షిత మంగళవారం పదవతరగతి విద్యార్థులకు పరీక్ష పెన్నులు ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలు మంచిగా రాసి మీ తల్లితండ్రులకు గురువులకు మన గ్రామానికి మంచిపేరు తేవాలని మండల స్థాయి ఫస్ట్ వచ్చిన విద్యార్థికి 10000 రూపాయ నగదు బహుమానం ఇస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఉపసర్పంచ్ మారుపాక నారాయణ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని మన గ్రామానికి, కన్న తల్లితండ్రులకు విద్యానేర్పిన గురువులకు గొప్ప పేరు తీసుకు రావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిరుమల్ నాయక్,రాగి శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు. భోగ రమేష్ వి ఎస్ ఎస్ చైర్మన్ ఆకుల శేఖర్, మాజీ గ్రామ వార్డు మెంబర్ పాలేపు సురేష్ చిట్యాల గంగాధర్. రాజోల్ల మహిపాల్.. చిట్యాల మల్లేశం,పాఠశాల యాజమాన్యం నూతి కట్ల సత్యం, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ ,తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురి నృసింహుడి హుండీ ఆదాయం



ప్రజాపక్షం/ధర్మపురి : సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం, జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీ నృసింహస్వామి దేవస్థానంలో మంగళవారం హుండీల లెక్కింపు జరిపారు. ప్రధానాలయం తోపాటు అన్ని అనుబంధ దేవాలయాలలోని హుండీలను విప్పి లెక్కించగా రూ.51, 20,748 ల ఆదాయం వచ్చినట్లు కార్యనిర్వాహణాధికారి సంకటాల శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. లెక్కింపులో భాగంగా నగదుతోపాటు 30 గ్రాముల మిశ్రమ బంగారం,4 కిలోల 100 గ్రాముల మిశ్రమ వెండి,17 విదేశీనోట్లు ఆదాయంగా దేవస్థానానికి సమకూరినట్లు ఈఓ తెలిపారు.ఈ లెక్కింపు గత 58 రోజులకు గాను నిర్వహించగా కార్యక్రమంలో దేవాదాయ శాఖ కరీంనగర్ సహాయ కమిషనర్ నాయిని సుప్రియ, దేవస్థానం పాలక మండలి అధ్యక్షులు జక్కు రవీందర్, సభ్యులు స్తంభంకాడి గణేష్, రాపర్తి సాయి కిరణ్, గుడ్ల రవీందర్, బొల్లారపు పోచయ్య, నేదు శ్రీధర్, సౌజన్య, మల్లేష్, తిరుపతి, ఎక్స్ ఆఫీషియో సభ్యులు నేరెళ్ల శ్రీనివాస చార్యులు,సూపరింటెండెంట్ ద్యావెల్ల కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, మాజీ ధర్మకర్త గునిశెట్టి రవీందర్, ఆర్యవైశ్య సంఘంకోశాధికారి జక్కు దేవేందర్,తిరుమల సేవా సంస్థ ,శ్రీవల్లి సేవా గ్రూపు బృందం సభ్యులు, ఆలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



ప్రజాపక్షం/గొల్లపల్లి : జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలంలోని చిల్వాకోడూర్ గ్రామంలో పశువైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో, మంగళవారం పశువులకు సోకే గాలికుంటు వ్యాధి నివారణకు టీకాల కార్యక్రమాన్ని ఏఎంసీ చైర్మన్ భీమ సంతోష్ ప్రారంభించి పశువులకు టీకాలు వేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల ఆరోగ్యం రైతుల ఆర్థిక అభివృద్ధికి ఎంతో కీలకమని తెలిపారు.గాలికుంటు వంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తుగా టీకాలు వేయించడం అవసరమని సూచించారు. ప్రభుత్వం రైతుల పశు సంపదను కాపాడేందుకు పలు చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నాలుగు నెలలు పైబడిన ప్రతి పశువుకు టీకాలు వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు, గ్రామ సర్పంచ్ దాసరి తిరుపతి గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, మండల పశు వైద్యాధికారి డాక్టర్ రవీందర్, ఉపసర్పంచ్ దీటి మహేష్ , ఎఎంసి డైరెక్టర్ నక్క రాజయ్య,మాజీ సర్పంచ్ రెవెళ్ళ సత్యనారాణ , దాసరి నారాయణ , కందుకూరి శ్రీనివాస్ వార్డు సభ్యులు తాండ్ర స్వామి, మనీషా, శ్రీకాంత్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండి బుజ్జన్న,మాజీ పి ఎ సి ఎస్ డైరెక్టర్ సికింకంతం నాగయ్య, నడిపి గంగయ్య, సాయికుమార్, మొగిలి పశు వైద్య సిబ్బంది గంగాధర్, రాజశ్రీ, శ్రీకాంత్, రవి , రమేష్ , నిశాంత్, నర్సయ్య. గొట్కూరి చందు, రైతులు ,తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సభ్యులకు వేతనాలు ఇవ్వాలి

ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ : తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయితీల వార్డు సభ్యులకు ప్రభుత్వం గౌరవ వేతనాలు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల సంక్షేమ సంఘం జగిత్యాల ఉపాధ్యక్షుడు పబ్బ మహేష్ డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో మంగళవారం మహేష్ విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. గ్రామాల్లో సమస్యల పరిష్కారమే లక్ష్యంగా వార్డు సభ్యులు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటికి చేర్చడంలో వార్డు సభ్యుల పాత్ర చాలా కీలకమైందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి వేతనాలు మంజూరు జీవోను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల వార్డు సభ్యులు తదితరులు ఉన్నారు.